# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 14 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 216 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

**భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు**

**ఫోర్బ్స్ 2024 జాబితా విడుదల**

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో

మిగతా1 2లో..

## రైతులకు ఆర్బీఐ శుభవార్త

**రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు**

**రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు**

**ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ**

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ

మిగతా 2లో..

# థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో హైడ్రామా

- పుష్ప హీరో అల్లు అర్జున్ అరెస్ట్
- నేరుగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- పుష్ప అరెస్ట్‌పై సర్వత్రా నిరసనలు
- డ్రెస్ మార్చుకునే సమయం కూడా ఇవ్వలేదన్న అల్లు అర్జున్
- అల్లు అర్జున్ అరెస్ట్ అక్రమం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్
- పుష్ప అరెస్ట్‌తో చిత్ర పరిశ్రమ షాక్
- షూటింగ్ రద్దు చేసుకుని అల్లు ఇంటికి మెగా బ్రదర్స్
- అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం
- బట్టలు కూడా వేసుకోనీయకపోవడం దారుణం
- మండిపడ్డ హోంశాఖ సహాయమంత్రి బండి



హైదరాబాద్,డిసెంబర్13(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ది రూల్ చిత్రం బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో

మిగతా 2లో..

## అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- పుష్ప అరెస్ట్.. 14 రోజుల రిమాండ్
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల

2 లో



# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

### పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి

### ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి

- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా

మిగతా 2లో..

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

**కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం**

హైదరాబాద్,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2లో..

# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

### నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ

మిగతా 2లో..







# సంపాదకీయం

## ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వ విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అన్ని ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మందిరం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయినట్టే. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషన్లు కోరుతున్నాయి. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు మస్జిదులకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహీ ఈద్గా, వారణాసి, మథురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమని వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులు అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది.



సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్ ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్‌స్కోర్‌ఖు లైఫ్‌లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుదీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో



ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి



ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో హైడ్రామా

మొదటిపేజీ తరువాయి..

రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌పై ఇప్పటికే నమోదు చేయగా.. తాజాగా ఈ కేసులో చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పీఎస్‌కు తీసుకెళ్లారు. ఉదయం అల్లు అర్జున్ ఇంటికి చేరిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసేందుకు రాగా, తండ్రి అల్లు అరవింద్ పోలీస్ జీపు ఎక్కేందుకు యత్నించారు. అయితే తండ్రిని ఆయన వారించారు. తానే వెళతానని వెళ్లారు. డ్రెస్ మార్చుకునేందుకు కూడా పోలీసులు సమయం ఇవ్వక పోవడంతో అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. భార్య స్నేహారెడ్డి ఆందోళనకు గురికాగా ఆమెను అల్లు అర్జున్ ఓదార్చారు. ఈ ఘటనలో పోలీసులు ఇటీవలే ముగ్గురిని అరెస్ట్ చేశారు. సెక్యూరిటీగార్డ్ సహా థియేటర్ యజమాన్యానికి చెందిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 105 సెక్షన్ (నాన్ బెయిలబుల్ కేసు) కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అల్లు అర్జున్ ఇప్పటికే ఆమె రూ.25 లక్షలు సాయం ప్రకటించాడు. ఆమె కుటుంబానికి అండగా నిలుస్తానని పేర్కొన్నాడు. కాగా చికడపల్లి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ ఇప్పటికే థియేటర్ యాజమాన్యం, భాగస్వాములు పిటిషన్లు దాఖలు చేశారని తెలిసిందే. ఆ తర్వాత అల్లుఅర్జున్ కూడా పిటిషన్ దాఖలు చేశాడు. సినిమా విడుదల సందర్భంగా థియేటర్లకు నటులు వెళ్తుంటారని, ఇది సహజంగా జరిగేదేనని తెలిపాడు. ఇదివరకు కూడా పలుమార్లు సినిమా ప్రదర్శనల సమయంలో తాను వెళ్లానని.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదని అల్లు అర్జున్ తెలిపాడు. సంధ్య థియేటర్‌కు వెళ్లేముందు తాను థియేటర్ నిర్వాహకులకు, స్థానిక ఏసీపీ తదితర పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినట్టు పేర్కొన్నారు. భద్రత కోసం ముందస్తుగా సమాచారం ఇచ్చామని.. ఇందులో తన నిర్లక్ష్యమేమీ లేదన్నాడు. తాను థియేటర్‌కు వెళ్లిన కారణంగానే తొకిసలాట జరిగిందని మృతురాలి భర్త ఫిర్యాదులో పేరొనడం సరికాదని అన్నాడు. ఎఫ్ఐఆర్‌లో పోలీసులు నమోదు చేసిన అభియోగాలేవీ తనకు వర్తించవని తెలిపారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని, విచారణ ప్రక్రియను నిలిపివేయాలని, ఈలోగా తనను అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నాడు అల్లు అర్జున్. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్ వేశారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జాతీయ పురస్కారం అందుకున్న స్టార్‌ను అరెస్టు చేయడం పాలకుల అభద్రతా భావానికి ఇది పరాకాష్ట అని విమర్శించారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట బాధితులకు పూర్తిగా సానుభూతి తెలుపుతాను.. కానీ ఘటనలో నిజంగా తప్పు చేసింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఘటనకు నేరుగా బాధ్యుడు కానీ అల్లు అర్జున్‌ను సాధారణ నేరగాడిలా ట్రీట్ చేయడం సరికాదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ తీవ్ర చర్యను ఖండిస్తున్నానని తెలిపారు. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్ రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్టు చేయాలని సూచించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో ఇవాళ ఉదయం అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 105 సెక్షన్ (నాన్ బెయిలబుల్ కేసు) కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అల్లు అర్జున్ అరెస్టుతో ఒక్కసారిగా సినిమా పరిశ్రమల్రో కుదుపు వచ్చింది. ఆయన అరెస్టు అయిన సంగతి తెలుసుకున్న వారంతా స్పందిస్తున్నారు. మరోవైపు మెగా స్టార్ చిరంజీవి తన షూటింగ్స్ రద్దు చేసుకున్నారు. విశ్వంభర షూటింగ్‌లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి సెట్ నుంచి నేరుగా అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. మొదట హాస్పిటల్‌కు, లేక నాంపల్లి కోర్టుకు వస్తారని ప్రచారం జరిగింది. అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. అదే సమయంలో ఇటు చిరంజీవి తన షూటింగ్ రద్దు చేసుకుని అల్లు అర్జున్ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెగా బ్రదర్ నాగబాబు కూడా అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. చిరంజీవి, నాగబాబు ఇద్దరూ అల్లు అర్జున్ కుటుంబసభ్యులతో సమావేశం అయ్యారు. సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహిత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని.. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయని బండి సంజయ్ తెలిపారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు సరైన ఏర్పాట్లు చేయకపోవడం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నేరస్తుడిగా చూడొద్దని.. ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని హితవు పలికారు. తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను ఇవాళ మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సుమారు రెండు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. బన్నీ నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీని తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లారు. కాగా, అల్లు అర్జున్ అంశంలో చట్ట ప్రకారం ఫాలో అవుతున్నామని పోలీసులు తెలిపారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- పుష్ప అరెస్ట్.. 14 రోజుల రిమాండ్
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల

హైదరాబాద్,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):

సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళ్తున్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహాతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడించారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ బన్నీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ - ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు.

ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

## రైతులకు ఆర్బీఐ శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రెట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నాతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు.సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్ పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంటరుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్ బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయానికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

## పశు యజమానులకు నష్టపరిహారం అందజేత

**సిర్పూర్ టి(ప్రజాజ్యోతి) డిసెంబర్ 13.**
అడవి జంతువులైన పులి మరియు రేసు కుక్కల దాడిలో మరణించిన పశువుల యజమానులకు అటవీ శాఖఅధికారులు రేంజ్ అధికారి ఇక్బాల్ హుస్సేన్ నష్టపరిహారం





అందజేశారు. మాలిని గ్రామానికి చెందిన సిడెం తెలంగ రావు, మడావి రాజు, ఇటికలపహాడ్ గ్రామానికి చెందిన నగోసే శ్రీకాంత్ పశువులు రేసుకుక్క మరియూ పులి దాడిలోమృతి చెందడంతో నష్టపోయిన ఆయా పశువుల యజమానులకు నేడు అటవీశాఖ తరపున నష్టపరిహారం అందజేయడం జరిగింది .సిర్పూర్ రేంజ్ పరిది లో గల మాలిని గ్రామంలో అడవి కుక్కల దాడిలో రెండు పశువులు మృతిచెందడం వలన మాలిని గ్రామానికి చెందిన ఇద్దరు పశువుల యజమానులకు అటవీశాఖ తరుపున సిడా%శీ%.తెలంగ రావు కు 14000/, మడవి.రాజు కు 22000/- చొప్పున మరియు ఇటికలపహాడ్ గ్రామానికి చెందినా , నగోసే శ్రీకాంత్ యొక్క పశువు పులి దాడిలో చనిపోగా వారికి 15000/- రూపాయలు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలిని సెక్షన్ అధికారి మోహన్ రావు బిట్ అధికారి అరుణ్ రెడ్డి, మాలిని గ్రామ సర్పంచ్ భగవంత్ రావు,పటేల్ దౌలత్ రావ్,చిన్న మాలిని గ్రామ పటేల్ గన్ను, రామ్షు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృక్షో రక్షతిరక్షితః వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**సిర్పూర్ టి(ప్రజాజ్యోతి)డిసెంబర్13.**
అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు తెలిపారు. శుక్రవారం నాడు పెద్దమాలిని మరియు చిన్న మాలిని గ్రామాల్లో




ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామస్థులకు అడవుల సంరక్షణపై వాటి వల్ల కలిగే ఉపయోగాల పైన అవగాహన కల్పించారు. ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు అందాలంటే వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. వన్యప్రాణులను హతమార్చినట్లైతే కఠిన చర్యలు తప్పవని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ అరుణ్ రెడ్డి, మాలిని మాజీ సర్పంచ్ భగవంత రావు, దౌలత్ రావు పటేల్, గన్ను పటేల్, రాంషా పటేల్, జింకు పటేల్, ఫారెస్ట్ వాచర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**బెల్లంపల్లి, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)**
క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీఎం కప్





క్రీడాపోటీలన మున్సిపల్ చైర్పర్సన్ శ్వేతతో కలిసి ప్రారంభించారు.సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ మరియు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ప్రతి రోజు అరగంట సాధన చేసి దేహ దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జకుల శ్వేతా శ్రీధర్ , కౌన్సెలర్ అస్మా షేక్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల గల మల్లేశం ,మాజీ ఎంపిటీసీ మునిమడుగుల మహేందర్ ,సీఈఓ ప్రిన్సిపల్ శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో ,పిటి టీచర్స్, స్కూల్ సిబ్బంది, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రత్యేక చట్టం రూపొందించాలని నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం

**వాంకిడి, డిసెంబర్13( ప్రజా జ్యోతి )**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని హైదరాబాద్ లో మీడియా ప్రతినిధులపై దాడి చేసిన సినీ నటుడు , మాజీ రాజ్యసభ సభ్యుడు మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమో దు చేసి చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టి యు డబ్ల్యు జే -ఐజేయు) వాంకిడి కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్



కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపి , డిప్యూటీ తాసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే. ( ఐజేయు ) సభ్యులు విభూతి శివశంకర్, తిరుపతి, రోడ్డ శంకర్, మున్నా ఖాన్, దుర్గం భీంరావు , దుర్గం రాకేష్, కృష్ణ పల్లి సురేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే ఆసుపత్రి పై దృష్టి సారించి మెరుగైన వైద్యం అందేలా చూడాలి

### ఎంసీపీఐయు పార్టీ నాయకుల డిమాండ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**
బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య వివరాలతో పాటు సౌకర్యాల గురించి పేషెంట్లను అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఏడు మండలాల ప్రజలకు పెద్దదిక్కని, ఇక్కడికి తరచూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అనారోగ్య సమస్యలతో వస్తూ ఉంటారని, వారికి మెరుగైన వైద్యం అందడం లేదని, చిన్న చిన్న సమస్యలకు కూడా మంచిర్యాల ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని, ఇక్కడ పనిచేసే డాక్టర్లు డిప్యూటేషన్ పై వచ్చారని, రెగ్యులర్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, జనరల్ సర్జన్ తో పాటు, మరో గైనకాలజిస్టు, స్టాఫ్ నర్సులను ఈ ఆసుపత్రిలోనియమించాలని, స్టాఫ్ ను పెంచాలని, 100 పడకల ఆసుపత్రికి ఉండవలసిన సౌకర్యాలు, వసతులతో పాటు, అన్ని రకాల వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉంచాలని, నియోజకవర్గ ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ రోగుల బాగోగులతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన నిధులను,వైద్యులను,సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అన్ని రకాలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగు పడాలంటే ముఖ్యమంత్రితో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీ, లు ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం తీసుకున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జీవో విడుదల చేయాలని, పేదవాడికి రోగం వస్తే ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లే వారి ఓట్లతో గెలిచిన పాలకులు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లే పద్ధతిని విరమించుకోవాలని మేడి పండు చూడు మేలిమై యుండును పొట్ట వైపు చూడు పురుగులుండు అనే చందంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, పైకి మాత్రం వంద పడకల ఏరియా ఆసుపత్రి తో బిల్డింగును మాత్రమే నిర్మించాలని కానీ లోపల ఎటువంటి సౌకర్యాలు లేవని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఆస్పత్రి పై దృష్టి సారించి సరైన వైద్యనిపులతో పాటు, సరిపడు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఆదనాథమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు, వసతులు కల్పించాలని, చీటికిమాటికి మంచిర్యాలకు రిఫర్ చేసే పని లేకుండా ఇక్కడే అన్ని సౌకర్యాలతో ఉండేలా ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని అన్నారు, లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పోలోజు రామకృష్ణ,తొగారి రాహుల్, బాపు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు



### పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఎం. శ్రీనివాస్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)**
డిసెంబర్ 15,16 తేదీలలో టీ జీ పీ ఎస్ సి ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-%××% పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 నా బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ - 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 మరియు 16 తారీఖులలో రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా మొత్తం 23,969 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని అందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలలో 9018, మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 48 పరీక్షా కేంద్రాలలో 14,951 మంది హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-%××% పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన%అ% బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 300 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిసింది తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

## కౌటాల :- హైదరాబాద్ లో మీడియా ప్రతి నిధులపై దాడి చేసిన సినీ నటుడు.

**కౌటాల :డిసెంబర్ -13(ప్రజా జ్యోతి )**
హైదరాబాద్ లో మీడియా ప్రతి నిధులపై దాడి చేసిన సినీ నటుడు, మాజీ రాజ్యసభ



సభ్యుడు, మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కౌటాల ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు,కె. నరేష్ అన్నారు. శుక్రవారం కౌటాల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ పుష్పలతకు జర్నలిస్టు లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టి యు డబ్ల్యు జే -ఐజే యు ) జిల్లా కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విలేకరులు రవి, తిరుపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులు బాసర ట్రిపుల్ ఐటి ని భ్రష్టు పట్టించారు

### ట్రిపుల్ ఐటి పై దృష్టి సారించండి

### మంత్రి సీతక్క కు సూచించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్13 (ప్రజాజ్యోతి).**
గత పది సంవత్సరాల కాలంలో గత పాలకులు, బాసర ట్రిబుల్ ఐటీ ని భ్రష్టు పట్టించారని, ఇకనైనా ట్రిబుల్ ఐటీ పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకు సూచించారు. శుక్రవారం మంత్రి సీతక్క ట్రిబుల్ ఐటీ లో అధికారులతో సమీక్షించిన సందర్భంగా మాట్లాడుతు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మూలంగానే ట్రిబుల్ ఐటీ ఏర్పాటయిందని ఆయన సేవలను ఇక్కడి ప్రాంతవాసులు ఎన్నటికీ మర్చిపోరన్నారు.ఏడు కోట్ల రూపాయలతో నాలుగు సంవత్సరాల క్రితం సోలార్ ప్లాంట్ ఏర్పాటు అయితే, ఇప్పటికీ ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. పాలన విభాగంలో కిందిస్థాయి అధికారులతో పనులు చేయించడం సరికాదన్నారు. ట్రిబుల్ ఐటీ అభివృద్ధికి 50 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు మినీ స్టేడియం ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.ట్రిబుల్ ఐటీకి తాను స్వయంగా పలుమార్లు వచ్చి పరిశీలించాలని , వాష్ రూమ్ లతోపాటు పలు సౌకర్యాలు లేవన్నారు. ట్రిబుల్ ఐటి అవకతవకలపై విచారణ జరిపించాలని ఎంఎల్ఎ కోరారు. అలాగే కళాశాల విద్యార్థులు మంత్రి తో మాట్లాడుతు గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బాసర ట్రిబుల్ ఐటీ లో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపించాలని తెలియజేశారు. విచారణ జరిపి అక్రమాలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ట్రిబుల్ ఐటీ భ్రష్టు పట్టడానికి కారణం అప్పటి పాలకులేనన్నారు. 9000 మంది విద్యార్థులు ఉన్నారని సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్ట్రార్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. అయితే ఈ సమావేశంలో విద్యార్థులు గత పాలకులు అని మాటిమాటికి అనడం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అక్కడే ఉండడం కొస మెరుపుగా మారింది.





**సమస్యలను పరిష్కరిస్తా మంత్రి సీతక్క**
ట్రిబుల్ ఐటీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ట్రిబుల్ ఐటీని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచనల ను పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు లక్ష్య సాధన తో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. సమావేశంలో కలెక్టర్ తో పాటు ట్రిబుల్ ఐటీ అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ నుసందర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:**
నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ ను ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం సందర్శించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహాలక్ష్మి పథకంను ప్రారంభించిన సందర్భంగా ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం విజయవంతమైందని



నిర్మల్ డిపో స్టేషన్ మేనేజర్ ఏ ఆర్ రెడ్డి గారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళకు ఉచిత ప్రయాణం కల్పించారన్నారు. ఇందులో బస్సు పాస్ ఇంచార్జి గంగన్న, ఈ. పోశెట్టి,భాస్కర్, కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకుడు సురేందర్, జుబెర్ ఖాన్, తదితరులున్నారు.

## దివ్యాంగులకు సౌకర్యం కోసం ర్యాంపులు నిర్మించాలి



**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి.)**
దివ్యాంగులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి నిర్మల్ జిల్లా కేంద్రంలో కొన్ని చోట్ల ర్యాంపులు లేవని శుక్రవారం సివిల్ జడ్జ్ రాధిక మేడంకు వినతి పత్రం అందజేశారు. అలాగే 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం ఈ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు మేడం సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి చేపిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, ఫసిఉద్దీన్ ఉన్నారు.

## వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బోథ్, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి)**
బోథ్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను



జిల్లా పా ల నాధికారి రాజర్షి షా ఆకస్మి కంగా సందర్శించి తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా వంటగది ని, విద్యార్థుల కొరకు వండిన వంటలను, విద్యార్థులకు అం దించే బియ్యాన్ని , సరుకులను పరిశీలించారు. సరుకులు పా డ వకుండా జాగ్రత్తగా భద్రపర చాలని, బియ్యం ఏ రోజుకారో జు సరిపడినంత తీసుకొని వా డుకోవాలని, బియ్యం కింద ప డేసి వేస్ట్ చేయొద్దని సూచిం చారు. వంట కోసం, తాగునీటి కొరకు నీరు వాడుతున్నారో అ డిగి తెలుసుకొని ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు. వంట చేసే టప్పుడు, విద్యార్థులకు భోజ నం వడ్డించే క్రమంలో చేతుల ను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే చేతులకు గ్లౌస్, నెత్తికి టోపీ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాల కు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు, కూరగాయ లు బాగా లేనట్లయితే తిరిగి పంపించి నాణ్యతా గల వస్తు వులు సరఫరా అయ్యేలా చర్య లు తీసుకోవాలని, విద్యార్థినీ లకు ఎలాంటి అసౌకర్యం కల గకుండా మౌలిక సదుపాయా లు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను టీచర్స్ రోజూ వ స్తున్నారా? పాఠాలు అర్థమ య్యేలా చెబుతున్నారా ? ఇప్ప టి వరకు ఎన్ని ఛాప్టర్లు అ య్యాయి? భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించా లని ఉపాధ్యాయులను ఆదే శించారు.అనంతరం ఈ రోజు మధ్యాహ్నం భోజనం లో వండి న వంటలు మెనూ ప్రకారం చే శారా లేదా పరిశీలించి, మెనూ మారిందని విద్యార్థులకు రాగి జవా, కోడిగుడ్లు, చికెన్ కర్రీ, బటర్ మిల్క్ అందించడం జ రుగుతుందని, ఆహార భద్రత కమిటి



ప్రతీ రోజూ పర్యవేక్షిం చాలని ఆన్నారు.రేపటి డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం లో ప్రజాప్రతినిధులు, తల్లి దం డ్రులు ఆహ్వానించాలని వారు విద్యార్థులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. కలెక్టర్ వంట ఆర్డీఓ వినోద్ కుమార్, తహసిల్దార్ సుభాష్ చందర్, ప్రత్యేకాధికారి మహ్మద్ వహీ ద్, హెడ్మాస్టర్ శంకర్, వార్డెన్ ప్రియ, ఉ పాధ్యాయులు, తది తరులు ఉన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**గద్వాల డిసెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా ములకల మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తగు బందోబస్తు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ టి





శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు అనంతరం స్వామివారి శేష వస్త్రం బహుకరించారు.ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ స్టేషన్ సందర్శించి జాతర ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాట్లపై పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ,సిఐలు టంగుటూరి శ్రీను,టాటా బాబు, ఎస్సై లు,సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పట్వారి అరవందరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ వ్రతం

**గద్వాల డిసెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం హనుమాన్ వ్రతాన్ని ఘనంగా



నిర్వహించారు.దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో స్వయంభుగా వెలసిన పశ్చిమాభిముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి,రమేష్,రవి, దీరేంద్ర దాస్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో హనుమాన్ వ్రతాన్ని ఘనంగా తోరపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,బాబురావు, పట్వారీ అరవింద్ రావు దంపతులు,సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్డాకులలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**అడ్డాకుల, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
అడ్డాకుల మండల కేంద్రంలోని షిరిడి శివ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప మహా పడిపూజను అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. ఉదయం



దేవాలయంలో పూజలు, అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలోని పురవీధుల గుండా భజనలు, నృత్యాలతో ఊరేగించారు. అనంతరం దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, మండల కేంద్రంలోని మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేనేపల్లి రమణారావు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 13ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పెద్ద ముద్దునూర్ మాజీ ఎంపీటీసీ వేనేపల్లి రమణారావు,వైస్ చైర్మన్గా గోపాసు చిన్న జంగయ్య తో పాటు కార్యవర్గ సభ్యులుగా జిల్లెల్ల రాజేందర్రెడ్డి, చెవ్వ మాధవుడు, రాత్లావత్ వాల్య నాయక్, పోలేముని వెంకటయ్య, మహమ్మద్ నసీర్,గంధం ఉజ్వల్, గబ్బి రాజశేఖర్, బలుస శ్రీనివాసులు, గడ్డంపల్లి భార్గవి, అల్వాల తిరుపతయ్య, హకీమ్ లక్ష్మీ కళ,సుహాసినిలతో పాటు పిఏసిఎస్ చైర్మన్,డిస్టిక్ మార్కెట్ అధికారి,ఏడి వ్యవసాయ శాఖ,మున్సిపల్ చైర్మన్ లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తనకు అప్పగించిన బాధ్యతలను పెద్దల ఆశయాలను మమ్ము చేయకుండా సహకరించిన పెద్దల పేరును నిలబెట్టేలా విధులు నిర్వహిస్తానని రైతులకు సేవలు అందిస్తానని అన్నారు.

# విద్యార్థుల ఆహార భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి:రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్13:**
విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్





కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ఎం భారతి, బి జ్యోతి నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని గుడిగండ్ల,జక్లేర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపు ను పరిశీలించారు. నిత్యావసర సరుకులు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు. గుడిగండ్ల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన కమిషన్ బృందం కూరగాయలు( కర్రీ) ఇంకాస్త మెరుగ్గా, రుచికరంగా ఉండాలని సూచించారు.కోడి గుడ్లను ఉడికించిన అరగంట లోపు విద్యార్థులకు ఇవ్వాలన్నారు.కూరగాయలు, పప్పులో పోపు గింజలు ఉండేలా చూడాలన్నారు. వంటకు వినియోగించే నీటిని పరిశీలించి, నీళ్ల ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు తిని రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని హెచ్ఎం ను ఆదేశించారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు.అనంతరం కమిషన్ బృందం జక్లేర్ జెడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆ పాఠశాలలో వంటగదిని చూసి వంటకు ఉపయోగిస్తున్న పామ్ ఆయిల్ కు బదులు బ్రాండ్ కలిగిన నూనె ను వినియోగించాలని, అల్లం సరిగ్గా లేదని వెంటనే మార్చాలని చెప్పారు.ఎన్ని సంవత్సరాల నుంచి పాఠశాలలో వంట చేస్తున్నారని ఏజెన్సీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కూరగాయలు,పప్పులో పోపు గింజలు లేకపోవడంపై కమిషన్ బృందం అసహనం వ్యక్తం చేశారు. తమకు మధ్యాహ్న భోజనం లో గిట్టుబాటు కావడం లేదని కమిషన్ బృందం సభ్యులకు వంట ఏజెన్సీ నిర్వాహకులు చెప్పడంతో గిట్టు బాటు కాకపోతే ఏజెన్సీ నుంచి తప్పుకోవాలని సభ్యులు సున్నితంగా హెచ్చరించారు. గిట్టు బాటు కాకుండా 20 సంవత్సరాల నుంచి ఎలా వంట చేస్తున్నారని నిర్వాహకులను నిలదీశారు.ముందుగా కర్రీ వడ్డించి, తర్వాత పప్పు వేయాలని ఏజెన్సీ నిర్వాకులకు సూచించారు.పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులను కూర్చోబెట్టి పోపు గింజల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. మెస్ కమిటీ పిల్లల కంటే ముందు ఉపాధ్యాయులే భోజనాన్ని కృషి చూడాలని,అంతా బాగుందని ధ్రువీకరించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని బృందం సభ్యులు ఆదేశించారు. నారాయణపేటలో ఇటీవల అన్నంలో పురుగులు వస్తే ఆ అన్నం ను పారబోసి మళ్లీ తాజాగా వంట చేసి వడ్డించిన విషయాన్ని ఈ సందర్భంగా కమిషన్ బృందం గుర్తు చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని,విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే, భోజనం బాగా లేకపోతే కాగితంలో రాసి ఫిర్యాదుల పెట్టెలో వేస్తారని, నేరుగా ఉపాధ్యాయులకు తమ సమస్యలను తెలిపేందుకు విద్యార్థులు భయ పడే ఆస్కారం ఉందన్నారు.కంప్లీట్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను పాఠశాల హెచ్ఎం చూడవద్దని, ఎంఈఓ,ఆ పై స్థాయి అధికారులు చూస్తారని వారు తెలిపారు. అనంతరం బృందం సభ్యులు మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ వంటకు తెచ్చిన కూరగాయలను పరిశీలించారు.సగం కోసి పెట్టిన కాయగూరలను వంటకు వినియోగించ రాదని చెప్పారు.పాఠశాల స్టోర్ రూమ్ లోని బియ్యం, నిత్యవసర సరుకుల నాణ్యతను చూశారు. వంట సరుకులను ఎన్ని రోజులకు ఓసారి తీసుకొస్తారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయి వారితో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన కమిషన్ సభ్యులు వంటల్లో ఉప్పును సరైన మోతాదులో వేయాలని సూచించారు. టమాటా చారు రుచిగా లేదని, ఇకపై కర్రీలు, పప్పు, సాంబారు రుచికరంగా వండి వడ్డించాలని సూచించారు. పిల్లల ఆహార భద్రత లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. భోజనం చేస్తున్న విద్యార్థినుల హిమో గ్లోబిన్ ( హెచ్. బి ) ఎంత ఉందని ఒకరిద్దరిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో హెచ్. బీ స్థాయిని పెంచేలా సరైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో శుక్రవారం మెనూ ప్రకారం గుడ్డు వడ్డించాలని కానీ గుడ్లు ఎందుకు ఇవ్వడంలేదని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. గుడ్ల ను సరఫరా చేసే ఏజెన్సీ సభ్యులు వారం రోజులుగా తమకు గిట్టు బాటు కావడం లేదని గుడ్లను సరఫరా చేయడం లేదని ప్రిన్సిపల్ తెలపడంతో స్పందించిన కమిషన్ సభ్యులు వెంటనే గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులకు చెప్పి సమస్యను వెంటనే పరిష్కరించి పాఠశాలకు గుడ్ల సరఫరాను ప్రారంభింపజేయాలని ఆర్డీవో రామ్ చందర్ ను ఆదేశించారు.పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు చెప్పారు. తర్వాత ఎల్లమ్మ కుంట లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోనే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు.కేంద్రంలో ఒకరిద్దరు పిల్లల బరువును పరిశీలించారు. గత నెలలో వచ్చిన బరువు కంటే ప్రస్తుతం వచ్చిన బరువు తక్కువ ఉండడం పై కార్యకర్తను నిలదీశారు. పిల్లల బరువు పెరిగేలా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కేంద్రానికి పాలు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ గురించి తెలుసుకున్నారు. సిడిపివోలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాల పనితీరును, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరగా కమిషన్ బృందం మక్తల్ గంజి రోడ్ లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ ను, దుకాణంలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు.అంతోదయ కార్డులు ఎన్ని ఉన్నాయని డీలర్ ను అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణం బయట స్టాక్ వివరాలతో పాటు రెవిన్యూ అధికారుల ఫోన్ నంబర్లను రాసి బోర్డు పెట్టాలన్నారు. రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని,ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనే దళారుల పై కూడా దృష్టి పెట్టి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# జడ్చర్ల లో పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
సమాజ అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని బ్యాంకుల పాత్ర లేనిదే ఏ అభివృద్ధి కూడా సజావుగా జరగదని ఎన్నో జాతీయ






బ్యాంకుల మధ్య పోటీపడుతూ పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మంచి పేరుతో మన గడ సాగించి గుర్తింపు పొందడం ప్రశంసనీయమని ఉమ్మడి జిల్లాలో 26 ఏళ్ల నుండి పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అంటే తెలియని వారు లేరని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని గంజ్ రోడ్లో ది పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ మూడవ బ్రాంచ్ ని బ్రాంచ్ చైర్మన్ కంటే కుమారస్వామి బ్యాంక్ ఫౌండర్ చైర్మన్ మల్యాల తిమ్మయ్య గుప్తా ప్రోగ్రాం ఇంచార్జ్ పారాది రామ్మోహన్ తో కలిసి నూతన బ్యాంకు ను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో 26 ఏళ్ల నుండి కస్టమర్లకు నమ్మకం కలిగిస్తూ తక్షణ సేవలు అందిస్తూ కస్టమర్ల ఆధార అభిమానాలు చురగొనుతు బ్యాంకు కొనసాగడం అభినందనీయమని అదే మాదిరి జడ్చర్ల లో కూడా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతూ ప్రజల ఆదర అభిమానాలు పొందాలని జడ్చర్ల పట్టణ ఆర్థిక అభివృద్ధిలో పాలమూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత డి సి ఓ జాయింట్ రిజిస్టర్ జి శంకర్ చారి మున్సిపల్ వైస్ చైర్మన్ పాలాది సాధికార రామ్మోహన్ బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి బ్యాంక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ స్వామి బ్యాంక్ మాజీ చైర్మన్ కృష్ణయ్య బ్యాంక్ సీఈవో రాజేంద్రకుమార్ స్థానిక కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి(తిమ్మప్ప స్వామి)జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

**గద్వాల డిసెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
శుక్రవారం నుండి ఆదిశిలా క్షేత్రం అయిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి (మల్దకల్ తిమ్మప్ప స్వామి) జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన జాతర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మల్దకల్ ను సందర్శించి పరిశీలించారు.అందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీం ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.భక్తుల వాహనాల కోసం ఐజ రోడ్డు, గద్వాల్ రోడ్డు,ఎల్కూర్ రోడ్డు, మధ్యల బండ రోడ్డు లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు.అక్కడ ఇంకా ఏర్పాటు చేయాల్సిన వాటి గురించి తగు సూచనలు చేశారు.దేవాలయ పరిసరాలను,క్యూ లైన్ బారికెడ్స్ ను,ఎంట్రీ, ఎక్సిట్ ద్వారాలను,వి ఐ పి ఎంట్రీ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్వామి వారిని పోలీస్ అధికారులతో కలిసి దర్శించుకున్నారు.తరువాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి జాతర బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కు హాజరై జాతర బందోబస్తు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ,జాతరకు సంబందించి భక్తులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక తో బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ,5 రోజుల పాటు రెండు షిఫ్ట్ లు గా ఏర్పాటు చేసిన బందోబస్తు లో ఎవరికి కేటాయించిన ప్రదేశాలలో వారు జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని,షిఫ్ట్ టైం పూర్తి అయ్యే వరకు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఎక్కువ సంఖ్యలో భక్తులు,చిన్నారులు వస్తుంటారు అని వారికి గైడ్ చేస్తూ క్యూ లైన్ లలో పంపి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.తెప్పోత్సవం, రథోత్సవంతో పాటూ మూడు రోజుల పాటు భక్తులు అధికంగా ఉంటారని,అందుకు తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ అన్నారు.భక్తులకు ఏలాంటి ఆసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉందని అన్నారు.జాతర బందోబస్తు సందర్భంగా అధికారులకు, సిబ్బందికి వాట్సాప్ గ్రూప్ తయారు చెయ్యడం జరుగుతుందని, సిబ్బందికి కేటాయించిన ప్రదేశాలలో ఏలాంటి సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అందరూ కమిట్మెంట్ తో భాద్యతగా విధులు నిర్వహించి జాతరను విజయవంతంగా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకునేల చూడాలనీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ సీఐ టి శ్రీను,శాంతి నగర్ సీఐ టాటా బాబు,ఎస్సై నందికర్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**
శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి





ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఘనంగాఅంకురార్పణం. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక బ్రాహ్మణవాడలోని ఉత్తరాది మఠం నుండి శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో పట్టణ పురవీధుల గుండా ఆలయం వరకు తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రాణేష్ చారి ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణం చేశారు. దీంతో శ్రీ పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం జరిగింది. బ్రహ్మోత్సవాలలో రేపు ప్రభోత్సవం, 15న ఆదివారం రథోత్సవం, 16న సోమవారం పాలఉట్ల కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. భక్తితో కొలిచే భక్తుల కోరిన కోరికలు తీర్చే స్వామిగా బాసిల్లుతున్న శ్రీ పడమటి అంజన్న జాతరను దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**జడ్చర్ల డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల



సర్వే జడ్చర్ల మున్సిపాలిటీలో ముమ్మరంగా కొనసాగుతుంది శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని 18 వార్డులో అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు 18 వ వార్డ్ కౌన్సిలర్ రైముద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేపట్టారు. మున్సిపాలిటీలోని 18 బ వార్డులో అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేయర్ల యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే తో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు 100% ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పంపిణీ చేస్తామని వార్డు కౌన్సిలర్ రహీముద్దీన్ అన్నారు. అధికారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రజలు లబ్ధిదారులు సంబంధిత పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ గౌడ్, కృష్ణ ఖయూమ్, ఫరిదా బేగం కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

**నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
జాతీయ, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీల ఆదేశాల మేరకు ఈ నెల 14 న నల్గొండ జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాసదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి డి వి ఆర్ తేజో కార్తిక్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తారని, ఈ అవకాశాన్ని జిల్లాలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డంపింగ్ యార్డుల ద్వారా ఎక్కువ వర్మి కంపోస్ట్ తయారీకి కృషి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

**నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారీకి కృషి





చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లి లో ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారుపై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సైతం తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆంజనేయ స్వాముల ఇడుముడి

**చింతపల్లి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)**
భక్తిశ్రద్ధలతో మాలాధారణ చేసిన హనుమాన్ భక్తులు 41వ రోజులు పూజలు నిర్వహిస్తారు. చింతపల్లి మండలం తీరమలాపురం గ్రామంలో శుక్రవారం



హనుమాన్ స్వాములు ఇడుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయంలో చలినీళ్ల స్నానాలు చేసి పూజలు నిర్వహిస్తారు. మాలాధారణకు కట్టుబడి ఉండి ఆంజనేయ స్వామిని పూజిస్తారు. రోజుకి ఒకపూట మాత్రమే బిక్ష చేసి భక్తి చాటుకుంటారు. ఇలా ప్రతి రోజు మాలధారణ సమయంలో పాటించాల్సిన నియమాలు పాటిస్తూ భక్తి పరివాశంలో పూజిస్తారు. ఇలా 41వ రోజులు పూర్తి చేసుకున్న స్వాములు ఇడుముడి కట్టుకొని మద్దిమడుగు గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామికి ఇడుముడి ఒప్పచెప్పుతారు. ఇలా హనుమాన్ భక్తులు మాలధారణతో భక్తిని చాటుకుంటారు.

# దాడి చేసి క్షమాపణ చెబితే సరిపోతుందా..!

**జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి..**
**తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలంటూ డిమాండ్...**
**ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు**

కోదాడ టౌన్ ,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):
మీడియా స్వేచ్ఛను హరించేలా కొందరు ప్రముఖులు ప్రవర్తిస్తున్నారని, దాడి చేసి సారీ చెబితే సరిపోతుందా అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.... సినీ ప్రముఖుల వారి కుటుంబ విషయాలను బయట పడేలా... పోలీస్ స్టేషనులకు ఫిర్యాదులు చేసుకున్నప్పుడు, ప్రజలలో పాపులారిటీ ఉన్న వారిపై, తప్పనిసరిగా మీడియా ప్రతినిధులు ఫోకస్ చేస్తారని, ఆ క్రమంలోనే మోహన్ బాబు ఇంట్లో జరిగినటువంటి గొడవలకు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు



అందజేస్తున్న క్రమంలో టీవీ9 జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబ, ఆయన వ్యక్తిగత సిబ్బందిగాయపరచడంక్షరహితంగా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసి సారీ చెప్పి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన మండిపడ్డారు. కనీసం ఆసుపత్రికి వెళ్లి జర్నలిస్టులు పరామర్శించలేదని, జర్నలిస్ట్ అంటే మరి అంత చిన్న చూపు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని

# ఘనంగా నిర్వహించాలి

**వివరాలను ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్లో ప్రదర్శించాలి**
**అందుకు ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలి**
**ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గ్రూప్ 2 పరీక్ష నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను ఈనెల 14న అట్టహాసంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్లలో అందరికీ కనిపించే విధంగా ఫ్లెక్సీ ల ద్వారా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం ఆమె పెంచిన డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమ ఏర్పాట్ల విషయమై సంబంధిత జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 40 శాతం డైట్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందేనని, అంతేకాక డైట్ మెనూ లో సైతం కొన్ని మార్పులు తీసుకురావడం జరిగిందని, కాస్మోటిక్ చార్జీలు సైతం పెంచడం జరిగిందని అన్నారు. ఈనెల 14న నిర్వహించనున్న డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా ఆహ్వానించాలని చెప్పారు. వీరితోపాటు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళు పరిశుభ్రంగా ఉండాలని, ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి గురుకులం, హాస్టల్ల ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో సుమారు 204 రెసిడెన్సియల్ పాఠశాలలు ఉన్నాయని ఆమె చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలోని కొన్ని మండలాలలో జిల్లా సరాసరి కన్నా సర్వే బాగా నిర్వహిస్తున్నారని, అందుకు ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయా మండలాల అధికారులను అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా ఇలాగే కొనసాగించాలని అన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్షలు నల్గొండ జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాలపై ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఆరోగ్య సిబ్బంది ఉండరు ఉన్న సమయానికి రారు

## పట్టించుకోని ఉన్నత అధికారులు

**అడ్డ గూడూర్ డిసెంబర్ 13( ప్రజా జ్యోతి)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగూడూరు పరిధిలో చౌలరామారం లో గల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దావకాన కి సమయపాలన ఉండదా ఉంటే ఏ సమయానికి వస్తారో పోతారు తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది ఈ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి చౌల రామారం చిర్రగూడూర్ చిన్నపడిశాల జానకిపురం అనుబంధ గ్రామాలు ఉన్నాయి ఆయా గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు పల్లె దావఖానాకు వచ్చే రోగులకు ప్రజలకు అందుబాటులో సేవలందిస్తుంటారు కానీ ఈ పల్లె దావకానకు ఇద్దరు హెల్త్ అసిస్టెంట్లు ఉన్నారు కానీ వీరు ఏ ఏ సమయాలలో వస్తారో తెలియదు వచ్చిన ఏ సమయం వరకు ఉంటారో ఏ సమయంలో వెళ్తారో తెలియని పరిస్థితి గత కొన్ని రోజులుగా రోగులు అనేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు కొన్ని సందర్భాలలో 11 గంటల వరకు కూడా తాళాలు తీయరు ఇక్కడికి వచ్చిన రోగులు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు అంటే ఇక్కడికి పై అధికారులు రారా లేదా వారి కనుసన్నల్లోనే ఇది జరుగుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అక్కడికి వచ్చిన రోగులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పేరుకే ఉపకేంద్రం శుభ్రత అన్న మాటే మార్చారు ఎటుచూసినా గడ్డి పిచ్చి మొక్కలతో ఆవరణ మొత్తం చెత్త చెదారంతో నిండి ఉంది ప్రహరీ గోడ లేకపోవడం తో పశువులు కుక్కలు జీవరాసులు ఉపకేంద్రంలోకి వస్తున్నాయి అయినా అక్కడ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు దీనితో ఆరోగ్య ఉప కేంద్రం ఇక్కడ ఉందనే సంగతే మరిచారు ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పవలసిన




ఆరోగ్య సిబ్బంది ఆ మాటే మరిచారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఉప కేంద్రానికి సంబంధించిన సిబ్బంది సరైన టైంలో వచ్చేటట్లుగా చూసి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు

# ఎస్సీ వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలి.

**తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.**

**అడ్డగూడూర్ డిసెంబర్ 13( ప్రజా జ్యోతి)**
ప్రభుత్వం ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థపాక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ కోరారు.



శుక్రవారం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణ రావు భవన్ లో మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ శమీమ్ అక్తర్ కార్యాలయంలో జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితాలో ఉన్న59 కులాలతో పాటు వారికి జనాభా దామాషా ప్రకారం ఎవరికెంతో వారికి అంత వాటా ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ గత 30 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్నదన్నారు . ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన పేద కులాల ప్రజల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలు 59 కులాలకు సక్రమంగా అందడం లేదని 30 ఏళ్లుగా పోరాటం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. స్వాతంత్రం కన్నా ముందే నిజాం కాలంలో భాగ్యరెడ్డి వర్మ నాయకత్వంలో దళితుల అభ్యున్నతి కోసం జరిగిన కృషిలో కూడా ఎస్సీ జాబితాలో ఉన్న మాదిగ, ఉపకులాల ప్రజలకు అన్యాయమే జరిగిందని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ఆధారంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే కాకుండా2014,2024 లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా కోటాను పెంచి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణక చేసి న్యాయం చేయాలన్నారు. అయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అవేస్ ఉర్ రహేమాన్ చిస్తీ

**ముఖ్య అతిధులుగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**గ్రంథాలయం రాష్ట్ర చైర్మన్ ఎండీ రియాజ్**

**యాదాద్రి,భువనగిరి,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**



భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో,యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా,ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా,ఏర్పాటు చేసిన సమావేశానికి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ,విప్ బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే గంగాధర్ భువనగిరి,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి,రియాజ్ జిల్ల గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం,సుధీర్,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి భువనగిరి, మున్సిపల్,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్



ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేశం,వివిధ మండలాల నుండి జిల్లా మండల,స్థాయి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ జిల్లా లోని గ్రంధాలయాలను బలోపేతం చేస్తానని విద్యార్థులకు కాంపిటేటివ్,పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలను గ్రంధాలయంలో ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ దిన కర్మ..

**హాజరై నివాళులర్పించిన పలువురు రాజకీయ నేతలు**

**తుంగతుర్తి, డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్





హాల్ లో నిర్వహించిన సత్యనారాయణ దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి స్థానిక నాయకులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,గుండగాని రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,చింతకుంట్ల బాబు, ఉప్పుల రాంబాబు, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సహచర తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**నాంపల్లి,డిసెంబర్,13(ప్రజా జ్యోతి):**
తెలంగాణలో ఉన్న 90% బీసీ, ఎస్సీ, ఎస్టీలకు విద్య, వైద్యం, ఇల్లు,భూమి, ఉపాధి అవకాశాలు అమలు చేయాలని డిఎస్పి మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మహారాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డీఎస్పీ ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా జిల్లా కో కన్వీనర్ గిరి మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ మీడియాతో మాట్లాడారు. అట్టడుగు వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మండల నాయకులు చిరంజీవి,సురేష్,సందీప్,మోహన్,నరేందర్,శివన్,రాజు,రమేష్ దస్తగిరి, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2పరీక్ష సెంటర్ల వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి,భువనగిరి డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**
ఈ నెల 15,16 వ తేది లలో గ్రూప్ –2 పరీక్షలు ఉన్నందున యూనిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాయగిరి ,నవభారత్ డిగ్రీ డిగ్రీ కాలేజ్, శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కాలేజ్,గ్రూప్ –2 ఎగ్జామ్స్ సెంటర్ లో ఈ రోజు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ డా హెచ్ బాలాజీ మరియు చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ అంపటి, మహమ్మద్ ఇస్మాయిల్, రాజీవ్,కృష్ణ,ప్రియాంక,అనిత మౌనిక, శ్వేత మొదలగున వారు పాల్గొన్నారు.



# దత్త జయంతికి సాయిబాబా మందిరంలో విస్తృత ఏర్పాట్లు

**హుజూర్ నగర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** నేటి నుంచి 15 వ తేదీ వరకు జరిగే శ్రీ దత్తజయంతి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు షిరిడి సాయిబాబా మందిర అధ్యక్షులు త్రిపురమళ్ళ అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ సాయిబాబామందిరం నందు శనివారం, ఆదివారం జరిగే దత్త జయంతి సందర్భంగా ఉదయం 9 గంటలనుండి అంగరంగ వైభవంగా భజనలచే కోలాటంలచే నగర సంకీర్తన భిక్షాటన కార్యక్రమం, పట్టణ పురవీధులలో



జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 5:15 కాగడ హారతి, 6 గంటలకు సాయిబాబా దత్తాత్రేయ స్వామి వారి మూలమూర్తులకు పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, విశేష పూజా కార్యక్రమం 10 గంటలకు అనఘా దేవి సామూహిక వ్రతములు, పూజారి జానకి రామశర్మచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతుంది. 12:05 మధ్యాహ్న హారతి తదుపరి మహా అన్న ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం సాయంత్రం 7 గంటలకు ఉంటుందన్నారు. గులాబి పూలు, మల్లెపూలతో పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఓరుగంటి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము, ఊరే వెంకయ్య గోపయ్య తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయాణికుడికి బ్యాగును అప్పగించిన రైల్వే పోలీసులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్: నిజామాబాద్ నగరంలోని రైల్వేస్టేషన్లో ప్రయాణికుడు బ్యాగు మరిచిపోగా.. రైల్వే పోలీసులు తిరిగి అప్పగించారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయి నుంచి నిజామాబాద్కు వచ్చిన ప్రయాణికుడు మామిడాల నర్సయ్య ఉదయం 7 గంటల సమయంలో రైల్వేస్టేషన్లోనే బ్యాగు మరిచిపోయి వెళ్లిపోయాడు. బ్యాగులో ఉన్న ఏటీఎం ఆధారంగా వివరాలు తెలుసుకున్న రైల్వే పోలీసులు నర్సయ్యకు ఫోన్ చేశారు. బ్యాగులో రూ.1,08,500తో పాటు తులంన్నర బంగారు ఆభరణాలు ఉండగా ప్రయాణికుడు నర్సయ్యకు వాటిని అందజేశారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కుబేరుడు, కానిస్టేబుల్ సీనానాయక్, ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్పి సీఐ 2 | 8712686109 |
| ఎస్పి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్పి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో వెంటనే అమలు చేయాలి

**వెంకట స్వామి మాదిగ**



**బోధన్,ప్రజాజ్యోతి డిసెంబర్ 13:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జ్ వెంకటస్వామి డిమాండ్ శుక్రవారం బోధన్ మండలంలోని కోపర్గా గ్రామంలో మాదిగల సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని,మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలయ్యే వరకు ఎలాంటి నియామకాలు, నూతనంగా నోటిఫికేషన్లు ఇవ్వరాదని కోరారు.గత 30 సంవత్సరాల నుంచి మాదిగ సమాజం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులునేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరగని పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ రిజర్వేషన్లు దళితులలోని అన్ని వర్గాలకు అవకాశం రావడం లేదని అన్నారు.రిజర్వేషన్లు పొందటంలో వెనుకబడిన మాదిగ, మాదిగ ఉపకులాలు తమ హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయడంలో 1996లో ఏర్పాటు చేసిన జస్టిస్ రామ చంద్ర రాజు కమిషన్ పూర్తి వివరాలతో ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు జరిగింది. వర్గీకరణ అమలుతో 2000 నుండి 2004 వరకు వెనకబడిన మాదిగ ఉపకులాలు లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. కానీ రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని 2004లో సుప్రీంకోర్టు వర్గీకరణ చట్టాన్ని రద్దు చేసింది.ఎమ్మార్పీఎస్ పోరాటంతో 2007లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలు చేయాలని సిపార్స్ చేయడం జరిగింది.దళితులలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ-మాదిగ ఉపకులాలు విద్య, ఉద్యోగ,రాజకీయ, సంక్షేమ రంగాలలో తీవ్రంగా నష్టపోయారన్నారు.వర్గీకరణను అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమండ్ చేశారు.**

జనవరి 27న లక్ష డప్పులు వేల గొంతుకలతో వర్గీకరణ అమలు చేస్తే స్వాగతం గా ర్యాలీని నిర్వహిస్తాం,లేదంటే అదే డప్పులతో వర్గీకరణ వ్యతిరేక శక్తుల చావు డప్పుగా ర్యాలీ తీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారీ భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ బోధన్ మండల ఇంచార్జ్ గోనెవార్ మారుతి మాదిగ,కో ఇన్చార్జి తాడెం అబ్బయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు జాదవ్ ఫకిర నాయక్, తేడ్డోళ్ల విజయ్ కుమార్, రంజిత్,గంగాధర్, విజయ్,అవినాష్, వీరేశ్, సాయిలు, లక్ష్మి, మోగులాబాయి, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేశారు...



*** దారి ఉందని అపార్ట్ మెంట్ బిల్డర్ మోసం**
*** ఆర్ కే ఆర్ అపార్ట్మెంట్స్ వాసుల ఆవేదన**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ కలెక్టరేట్ బైపాస్ రోడ్ లో గల ఆర్ కె ఆర్ అపార్ట్ మెంట్ కు బైపాస్ రోడ్డు నుండి దారి ఉందని నమ్మించి అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్ లను అమ్మి బిల్డర్ మోసం చేశాడని ఆర్కే ఆర్ అపార్ట్ మెంట్ వాసులు ఆరోపించారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మామ రామ్ కిషన్ రావు తన అనుచర బలగంతో బెదిరిస్తూ అపార్ట్ మెంట్స్ వైపు ఉన్న ప్రధాన రోడ్డుని కబ్జా చేస్తున్నారని,ఇదేమిటని ప్రశ్నిస్తే అపార్ట్మెంట్ నివాసితుల పైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో నగేష్ అనే వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి ఇది తన వ్యక్తిగత విషయమని ఇందులో కవిత కుటుంబానికి వాళ్ల మామకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అతను చూపించిన డాక్యుమెంట్లలో అతనితో పాటు రాం కిషన్ రావు కొడుకు ,కోడలు,మరొక వ్యక్తి ఉన్నట్లు ఆధారాలు చూపించారు. రోడ్డు ఉందని నమ్మించి నాణ్యత లేకుండా అపార్ట్మెంట్స్ను నిర్మించి తమకు అప్పగించిన అటల్ బిల్డర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు ఆదెప్రవీణ్ ఆర్కేఆర్ అపార్ట్మెంట్స్ వాసులకు సంఘీభావం తెలుపుతూ కల్వకుంట్ల కుటుంబం కబ్జాలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అపార్ట్మెంట్స్ రోడ్డు విషయమై నిజామాబాద్ నగర మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో గోపి,ప్రవీణ్ లతో పాటు ఆర్కేఆర్ అపార్ట్ మెంట్స్ లోని ఫ్లాట్స్ యజమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాగ్రహ దీక్ష గోడ ప్రతుల ఆవిష్కరణ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** డిసెంబర్ 17న చలో ఇందిరా పార్క్ లోని ధర్నా చౌక్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం( టీపీయూఎస్ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు, ఇందుకు సంబంధించి గోడప్రతులను మాణిక్ భండార్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భారతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అధికారం లోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటికీ పెండింగ్ లో పెట్టిన 4 డీఏలు,పెండింగ్ బిల్లులు విడుదల, పీఆర్సీ అమలు చేయాలని దశల వారీగా పాఠశాల,మండల,జిల్లా స్థాయి లో ఉద్యమం చేసిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. డిసెంబర్ 17న రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమం ఇందిరపార్క్ వద్ద హైదరాబాద్ లో చేపట్టనున్నట్లు, ఈ దీక్షకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని, మన హక్కుల సాధన కొరకు అడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూస సురేందర్,రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి,కీర్తి సుదర్శన్, మండల బాధ్యులు దీప,వెంకటరమణ, ఉపాధ్యాయులు సరిత, రమాదేవి, రజని, నీరజ, శోభ,గంగాధర్, ప్రసన్న లక్ష్మి,అలివేణి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత మామపై అట్రాసిటీ కేసు నమోదు

***ఇద్దరు అనుచరులపైనా**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మామ రాంకిషన్ రావు తో పాటు అతని అనుచరులపై నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అట్రాసిటీ కేసు నమోదు చేశారు. 2020లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు చిన్న కుమారుడు అరుణకుమార్ నుంచి ఫ్లాట్ నంబర్ 305 కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని బాధితుడు గోపి వెల్లడించారు.ప్రస్తుతం ఆ అపార్ట్మెంట్లో 30 ఫ్లాట్లు ఉన్నాయని 28 కుటుంబాలు నివాసముంటున్నారన్నారు.ఆ అపార్ట్మెంట్ కు ప్రధాన రహదారి నుంచి రోడ్డు ఉందని నమ్మించడంతో మరికొందరు ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్లో ఫ్లాట్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాంకిషన్ రావు అపార్ట్మెంట్ రోడ్ పై కన్ను వేసి అతని అనుచరులతో కలిసి రహదారిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. దానిని అపార్ట్మెంట్ వాసులు అడ్డుకున్నారన్నారు. రాంకిషన్ రావు తోపాటు అతని అనుచరులు చాలాసార్లు బెదిరించినా భయపడకపోవడంతో రాంకిషన్ రావు తన సహచరులతో కలిసి ఈ నెల 10వ తేదీన రోడ్డుపై ఇనుప గ్రిల్ చుట్టి రోడ్డుపై రేకులతో కప్పి రహదారికి అడ్డు వేశారన్నారు.. మీరు అక్రమంగా భూమిని లాక్కొని రోడ్డును ఎందుకు మూసివేస్తున్నారంటూ ప్రశ్నించినందుకు రాంకిషన్ రావు ,అతని అనుచరులు సూదం రవి చందర్, నగేష్ తదితరులు గాదరి గోపిని బూతు మాటలు తిడుతూ దుర్భాషలాడుతూ తిట్టడమే కాకుండా కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ తతంగమంతా అపార్ట్మెంట్ లో నివాసముంటున్న వైష్ణవి,పద్మ,చందన,దేవేందర్ శ్రావణి తో పాటు గోపి భార్య అక్కడే ఉండి గమనించారు. గోపి వెంటనే డయల్ 100కు ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు అపార్ట్మెంట్ వద్దకు చేరుకొని అక్కడున్న వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలి పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు, ఎమ్మె ల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు తో పాటు అతని అనుచరులు సూదం రవిచందర్,నగేష్ లపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ రూరల్ ఎస్సై ఆరిఫ్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించింది



-- కాసం వెంకటేశ్వర్లు

**బోధన్,ప్రజాజ్యోతి, డిసెంబర్ 13 :** కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా పాలన విజయోత్సవాలను జరుపుకోవాలని విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు.కళ్యాణ లక్ష్మి పథకం లో ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల జాడేలేదని ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అల్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు,ప్రధాన కార్యదర్శి కందికట్ల వాసు, కౌన్సిలర్ వినోద్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గౌతమ్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్,సీనియర్ నాయకులు కందికట్ల రామచందర్,జడ్పిటిసి మేక విజయ సంతోష్ వివిధ మండలాల అధ్యక్షులు మనోహర్ గోపికృష్ణ,ఇంద్రకరణ్, జిలకరి ప్రవీణ్, శ్రీనివాస్ వివిధ మోర్చా సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ మోహన్‌కు మంత్రి పదవి కల్పించాలి



**రాజంపేట, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాజంపేట మండలం యూత్ ఉపాధ్యక్షుడు, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ సుభాష్ నాయక్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి నూతన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు మంత్రి పదవి కల్పించాలని కోరారు. సుభాష్ నాయక్ తన ప్రసంగంలో మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా కాలంగా వెనుకబడిన ప్రాంతంగా మారిందని, గతంలో పలువురు రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చారని, దీనివల్ల నియోజకవర్గం అసలు సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు మంత్రి పదవి అనివార్యమని, ఈ నిర్ణయం ద్వారా ఎల్లారెడ్డి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం సాధ్యమని సుభాష్ నాయక్ అన్నారు.

## ఆరోగ్యం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** ఆరోగ్యం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కు అని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రూపొందించిన ఫ్యామిలీ హెల్త్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం ఆస్పత్రి హెల్త్కేర్డు తీసుకురావడం అభినందనీయమన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ.. ఈ హెల్త్కేర్డు ఫ్యామిలీలో గరిష్టంగా నలుగురికి వర్తిస్తుందన్నారు. ఈ కార్డు ద్వారా డిస్కౌంట్లు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం అందజేత



**రామారెడ్డి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రంగంపేట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ గత కొద్ది రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని వారి ఆర్థిక పరిస్థితి గమనించి నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామారెడ్డి మాజీ జెడ్పిటిసి,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి స్పందించి 2000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. నా రెడ్డి మోహన్ రెడ్డి కి షేక్ హుస్సేన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అనీఫ్ మొహమ్మద్,మండల సీనియర్ నాయకులు సురేందర్ సింగ్,రంగంపేట ఉపసర్పంచ్ ఖలీల్ ,అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

***పిఎస్సిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి**



**రామారెడ్డి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి ఉమ్మడి మండల పిఏసిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అనారోగ్యం తో ఉండి ఆపరేషన్ నిమిత్తం తిరుపతి లక్ష్మి భర్త రమేష్ అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన వారికి కి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ 2,50,000/- రూ. లు సీఎంఆర్ఎఫ్, ఎల్వో సి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,లక్ష్మిరమేష్ కుటుంబానికి అందజేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించండి: ఆర్డీవో

**రాజంపేట డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి అవాంతరాలు లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా నిరుపేదలకు పూర్తి స్థాయి ఇళ్లను అందజేయడమే లక్ష్యంగా పనిచేయాలనీ ఆర్డీవో వై. రంగనాథ్, సూచించారు.శుక్రవారం ఆయన మండలంలోని పలు వార్డుల్లో సర్వే సిబ్బంది ఇంటింటి సర్వే చేపడుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను సక్రమంగా నమోదు చేయడంలో శ్రద్ధ వహించాలని, లబ్ధిదారుల అర్హతను నిర్ధారించేందుకు ప్రతి దశలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో తెలిపారు. సర్వేలో భాగంగా లబ్ధిదారుల దరఖాస్తులు, భూస్వామ్య పత్రాలు, ప్లాట్ల పరిశీలన చేపట్టారు. లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయడం, వారి అర్హతలను పూర్తి స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, కార్యదర్శి అశోక్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చేర్లఅంకిరెడ్డి పల్లిలో ఇంటింటా సర్వే ప్రారంభం

*ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు తొలి ప్రాధాన్యం

*సిద్ధిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్

**చిన్నకోడూర్, డిసెంబర్13 (ప్రజా జ్యోతి):** మండల పరిధి చేర్లఅంకిరెడ్డి పల్లి గ్రామంలోనరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంటా నర్సారెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇంటింటా సర్వేలో భాగంగా అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులతో కలిసి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇళ్ళనుప్రభుత్వంకేటాయించింది.ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే ఇప్పుడు జరుగుతుందని,ఈ సర్వే ఈ నెల చివరి వరకు జరుగుతుంది.ఈ సర్వేలో ఎవరి పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దని,తదుపరి విడతలోఅర్హులైనదరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అన్నారు.కావున గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ ఉద్యోగులకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని మీ దగ్గరకు వచ్చి డబ్బులు అడుగుతే మా దృష్టికి తీసుకురావాలని కోరారు, ఎవ్వరికి ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకట స్వామి,చిక్కుడు కవిత,గాలిపల్లి నర్సయ్య, చింతల రాజు యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బైరోజు రమేష్, కొట్టే సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజవ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం, తిమ్మా పూరం శ్రీనివాస్, దానబోయిన సంపత్,గాలిపల్లి లక్ష్మణ్, గాలిపల్లి రమేష్,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



* భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన కొల్చారం
* భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు

**కొల్చారం , ప్రజాజ్యోతి (డిసెంబర్ 13)** స్వామియే శరణమయ్యప్ప.. హరి హర వాసనే శరణమయ్యప్ప అంటూ వంద లాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ప్రాంగణమంతా మార్మోగింది. మాజీ సర్పంచ్ ఆశన్నగారి శ్రీశైలం లక్ష్మి దంపతుల కుమారుడు రాహుల్ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అయన స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. తుప్రాన్ అయ్యప్ప దేవాలయ, గురుస్వాములు వెంకట్ గౌడ్,ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మ ణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ,మహా అలంకరణ, పడి వెలిగించారు. అల్లీపూర్, మంగళపర్తి,సన్ని దానం గురు స్వామి వెంకట్ గౌడ్, ప్రభాకర్, కుమార్, రవీందర్, శ్రీను, రమేష్, భాలాగౌడ్ ల నేతృత్వంలో భూతనాత స్తుతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. గురుస్వాములు, అయ్యప్ప స్వాములను ఆశన్నగారి శ్రీశైలం లక్ష్మి దంపతులు సత్కరించారు. చక్రపాణ అయ్యప్ప స్వామి భజన పాటలతో మారు మ్రోగింది. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. అల్లీపూర్ సన్నిదానం నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పద్దెనిమిది మెట్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పద్దెనిమిది మెట్లపై పై దీపాలు వెలిగించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కిష్టయ్య, శ్రీ శైలం, అంజయ్య, సత్యనారాయణ , వేణు , నర్సిములు, రాజిరెడ్డి , పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, కోటయ్య, ప్రదీప్,కిరణ్ ,వెంకట్రాములు,సత్యనారాయణ ,వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివి ధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వా ములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 15 నాడు సిద్దిపేటలో జరగబోయే గద్దర్ ప్రజా మహసభకు తరలి రండి విజయవంతం చేద్దాం

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



**మర్కూక్ డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)** ఈ నెల 15 న సిద్దిపేట విపంచి కళా నిలయం లో గద్దర్ పౌండెషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. శుక్రవారం నాడు గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను మర్కుక్ మండలం, చేబర్తి, ఎర్రవల్లి గ్రామాలలో మహత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ విగ్రహాల వద్ద విడుదల చేశారు.ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు సిద్దిపేట బైపాస్ రొడ్డులోని విపంచి కళా నిలలయం లో జరిగే ప్రజా మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరాడు. ఈ మహ సభ కు ముఖ్య అతిధి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయకులు ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ పౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి,గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గోంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు.ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత,బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో చేపర్తి, ఎర్రవల్లి గ్రామ నాయకులు సంఘ నవీన్,కుమార్,రాజు, వెంకమ్మ, సత్తయ్య పోచయ్య, చందు, బాలవ్వ ఇటికల రాజు,ఆవుల కాడి పరుశురాములు, ఉసిగారి పరుశురాములు, లింగ రవి, శివ ,మల్లేశం,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం

*పేదింటి కలలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్



**చిన్నకోడూర్ ,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):** మండల పరిధి ఇబ్రహీం నగర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ పాల్గొని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేదలకు ఒక వరం అందించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. గతబి. ఆర్.ఎస్ ప్రభుత్వం అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు. చేయడం జరిగిందన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందపల్లి సంపత్, మండల మైనార్టీల సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, మహేష్ ఎల్లం రాజేందర్ ,పంచాయతీ కార్యదర్శి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్‌తో పంటకు పిచికారీ



**మర్కూక్ డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పద్ధతులను రైతులు అందిపుచ్చుకుంటున్నారు. గత ఎడాది వచ్చిన డ్రోన్ సాయంతో పిచికారిని మండల రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. శుక్రవారం మండలం లోని ఇప్పలగూడెం గ్రామం చెందిన పంబాల సత్తయ్య అనే రైతు కంది పంటకు డ్రోన్ సాయంతో పిచికారి చేశారు. డ్రోన్ నిర్వాహకులు మాట్లాడుతూ డోన్ సాయంతో పంటలకు పిచికారి చేయడం జరుగుతుందన్నారు. ఎకరానికి అర గంట వరకు సమయం పడుతుందని, ఎకరానికి ధరఐదు వందల నుండి ఆరు వందలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని కొడకండ్ల గ్రామము ఆంజనేయులు ఫోనునెంబర్ 8374394029 సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గద్దర్ పుస్తకావిష్కరణ మహాసభను విజయవంతం చేయండి



**రాయపోల్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యంలో రచించిన పుస్తకాల ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆశ శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట విపంచి కళానిలయంలో డిసెంబర్ 15 ఆదివారం ఉదయం 10:30 గంటలకు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్ కాన్ఫరెన్స్ లో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు.గద్దర్ రచించిన తరగని గని గద్దర్, పాటకు జీవకణం గద్దర్, లస్కర్, అండర్ గ్రౌండ్ నాలుగు పుస్తకాలను ప్రజల సమక్షంలో గద్దర్ సాహిత్యాన్ని విడుదల చేయనున్నారు. సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా గద్దర్ అభిమానులు, దళిత బహుజన, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విశ్వరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ తన మేధోశక్తితో రచన ద్వారా అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచారు. అదే తరహాలో ప్రజలందరినీ తన ఆట మాట పాటలతో చైతన్యపరిచిన ఘనత గద్దర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్ధిపేటలో జరిగే పుస్తకావిష్కరణ సభలో పాల్గొని విజయవంతం చేస్తే ప్రతి ఒక్కరు గద్దర్ కు నివాళి అర్పించినట్లేనని విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు

**రాయపోల్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి** ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని ఎంపీడీవో బాలయ్య. తాసిల్దార్ దివ్య. మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ బాబు నాయక్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం రాయపోల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సీఎం కఫ్ క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి వారు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు సంతోషంగా ఉంటారని. ఓటమి చెందిన వారు నిరుత్సాహం చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని. చదువుతోపాటు విద్యార్థులు ముందుండాలని వారు పేర్కొన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా. రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ క్రీడల్లో వాలీబాల్ విభాగంలో బేగంపేట్ మొదటి స్థానంలో నిలవగా రాయపోల ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం గెలుచుకోగా. గర్ల్స్ కబడ్డీ మొదటి స్థానం రామారం రెండో స్థానం బేగంపేట్ బాలుర విభాగంలో ప్రథమ కొత్తపల్లి. ద్వితీయ ఎల్కంటి. కొక్కో బాలుర విభాగంలో బేగంపేట ప్రథమ. గొల్లపల్లి ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. బాలికల వాలీబాల్ విభాగంలో బేగంపేట ప్రథమ. రామ్ సాగర్ ద్వితీయ. కబడి విభాగంలో రామారం. ద్వితీయ విభాగంలో బేగంపేట పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పిఈడి గోవర్ధన్ రెడ్డి, పిటి లు అనీఫ్ ,పావని ,రవి వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లి మల్లన్న బోనాల జాతరలో అన్నదాన కార్యక్రమం

* అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**జహీరాబాద్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం న్యాల్కల్ మండలంలో గల మల్గి గ్రామ సమీపాన మల్గి మల్లన్న బోనాల జాతర సందర్భంగా ఏడవ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా మాల్గి గ్రామస్తులే కాకుండా సమీప గ్రామం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ అధ్యక్షుడు జట్గొండ మారుతి వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు మాజీ వార్డు సభ్యులు సిద్దారెడ్డి విట్టల్ గ్రామ పెద్దలు హనుమారెడ్డి అర్జున్ బీమన్న విట్టల్ కంటె ప్పగుండప్ప క్రిషన్ రెడ్డి యువ నాయకులు సంజు రెడ్డి మానిక్ సంజు శంకర్ మారుతి మహేష్ రాకేష్ నగేష్ సాయి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అర్డీఓ రమాదేవి



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్-13,** మెదక్ పట్టణంలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున మెదక్ లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయడంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలైన 1 గీతా హైస్కూల్ మోంబోజిపల్లి 2 ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ఎమ్డికె 3 గీతా జెఆర్ కళాశాల ఎండికె 4 సిద్ధార్థ్ జూనియర్ని తనిఖీ చేశామన్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవుల మధ్య వానరం.. చూపుదాం కనికరం



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** అడవుల్లో ఉండాల్సిన వానరాలు జనావాసాల బాటపట్టాయి.ఆకలితో అలమటిస్తూ,తమ కడుపు నింపుతారేమోనని ఎదురు చూస్తున్నాయి.వాటి చేష్టలు చూసి జనం దగ్గరకు రానీయక పోవడంతో అవే ఇళ్లలోకి చొరపడి దొరికినవి తింటున్నాయి.పొలాల్లోని పంటలను తింటున్నాయి.దారినపోయే వారి చేతుల్లోని సంచులు, కవర్లు లాగేసుకుంటున్నాయి.ఎదురుతిరిగితే దాడి చేస్తున్నాయి. దీనంతటికీ కారణం మానవుడే.తన స్వార్థానికి అడవులను నరికేయడంతో అక్కడ ఉండాల్సిన ఈ మూగజీవాలు జనావాసాల చెంతకు చేరాయి. ఇక్కడా వాటికి ఆహారం చిక్కకపోవడంతో దాడికి తిగుతున్నాయి. మానవత్వాన్ని ప్రదర్శించి వాటిని దగ్గరకు తీసుకుంటే అవి మిత్రులుగానే ఉంటాయనేది నిజం.నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద గల ప్రయాణ ప్రాంగణంలో మానవుల మధ్య ఓ వానరం సేద తీరుతూ తమ ఆకలిని తేర్చకపోతర అనేలా చూస్తుంది.అక్కడే ఉన్న ఒక యువకుడు కాస్తన్ని జామ పళ్ళు,బిస్కెట్ ప్యాకెట్ వానరానికి అందజేశాడు.

# నేడు రోజు విద్యుత్ సరఫరా నిలిపివేత



**జహీరాబాద్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఝరాసంగం మండల కేంద్రం లోని ఝరాసంగం గ్రామాల విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక 11/33 కే.వి విద్యుత్ ఉపకేంద్రంలో ఝరాసంగంలో మరమ్మతుల కారణంగా శనివారము రోజు సుమారు ఉదయం 09:30 గంటల నుంచి మధ్యాహ్నం 04:30 గంటల వరకు సరఫరా అంతరాయం ఏర్పడుతోంది. కావున ఝరాసంగం సబ్ స్టేషన్, జీర్లపల్లి సబ్ స్టేషన్, ఉండదు. విద్యుత్తు వినియోగదారులు సహక రించాలని కోరుతూ ఝరాసంగం మండల ఏఈ తెలిపారు.

# జగన్నాథ్ పూర్ స్కూల్ కి డ్యూయల్ డెస్క్ ల పంపిణీ

**నారాయణఖేడ్:** మండలం జగన్నాథ్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం శుక్రవారం డ్యూయల్ డెస్క్ ల పంపిణీ చేశారు. సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు శంకరప్ప, తాలూకా కన్వీనర్ హనుమారెడ్డి లు విద్యార్థులకు ప్రోత్సాహం కోసం డ్యూయల్ డెస్క్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు సిద్దయ్య స్వామి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేవా రత్న జాతీయ అవార్డుకు కుంబాల రవీందర్ ఎంపిక

* హర్షం వ్యక్తం చేసిన టీసిఎఫ్ జిల్లా కమిటీ
* ఈ నెల 15న ఢిల్లీలో అవార్డ్ అందుకొనున్న దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన కుంభాల రవీందర్



**దుబ్బాక, ప్రజా జ్యోతి:** నేషనల్ సేవా రత్న జాతీయ అవార్డు (2024) కు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటి ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ బహు జన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని న్యూఢిల్లీలో ఈనెల 15 ఆదివారం రోజున అందజేయనున్నారు. ఈ సంధర్భంగా రాధాకృష్ణ మ ట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముం దుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందిస్తున్నంద న్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ 15వ తేదిన దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమి 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆన్ఇండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగెట్స్ ఈ కార్యక్రమానికి హాజర వుతారని తెలియజేశారు. సిద్దిపేటజిల్లాల్లో వినియోగదారుల ఫోరంకు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపట్టిన సంద ర్భంగానే ఈ అవార్డుకు ఎంపికవడం పట్ల చాలా సంతోషక రమని జిల్లా కన్స్యూమర్ ఫోరం పక్షాన కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు ప్లేట్ల అందజేత

* సజ్జాపూర్ గ్రామ వాస్తవ్యులు పారిశ్రామిక వేత్త ప్రసాద్ రెడ్డి




**జహీరాబాద్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతిన్యూస్)** నియోజకవర్గ కోహిర్ మండలం పీచెర్యాగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సజ్జాపూర్ గ్రామ వాస్తవ్యులు పారిశ్రామికవేత్త ప్రసాద్ రెడ్డి అన్నం తినే ప్లేట్లు మరియు గ్లాసులను అంద జేసినారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని, విద్యార్థులు మీరు ఏం కావాలనుకుంటున్నారు. అడిగి తెలుసు కున్నారు విద్యార్థులు డిగ్రీ బాగా చదివి తర్వాత ఐఏఎస్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని ఈ స్కూల్ నుండి ఒక ఐఏఎస్ కావాలని నా కోరిక అని తెలియ జేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ సజ్జాపూర్, మాచిరెడ్డి పలె, పీచెర్యాగడి తండా ఎ మరియు బి గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు వారి గ్రామంలో సైకిళ్లు పంపిణీ చేయడం మరియు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ప్లేట్లను, గ్లాసులను అంద జేయడం మరియు విద్యార్థులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని అందజేసిన ప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. కోహిర్ మండల విద్యాధి కారి శ్రీజాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని మండలంలో మరికొన్ని స్కూళ్ళకి అందజేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీర రెడ్డి, సజ్జాపూర్ మాజీ సర్పంచ్ అడవి రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హేమలత పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ యువకులు వినోద్, యువ నాయకులు మరియు పాఠశాల బృందం పాల్గొన్నారు.

# 14 వార్డులో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వే

**దుబ్బాక, ప్రజా జ్యోతి:** దుబ్బాక మున్సిపల్ 14వ వార్డులో కౌన్సిలర్ ఆస యాదగిరి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు, వార్డు ఆఫీసర్ల, ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహించి ట్యాబులో ఇండ్ల పరిస్థితులు ఖాళీ స్థలాలు వారి ఆధార్ కార్డుల వివరాలు ఫోటోలు ట్యాబులో సేకరించడం జరుగుతుందని అన్నారు అనంతరం కౌన్సిలర్ ఆస యాదగిరి మాట్లాడుతూ ప్రతి అర్హులైన పేదవారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ పథకం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి. వార్డ్ ఆఫీసర్ హనుమంతరావు, కమిటీ మెంబర్లు. శ్రీనివాసరెడ్డి సురేష్ జానమ్మ రాణి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో ఎం.వాసు చంద్ర.

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు.
- నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలి.
- పాఠశాలలో ఉన్న రిజిస్టర్ల తనిఖీ.

ధారూర్ డిసెంబర్ 13(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శుక్రవారం నాడు అకస్మికంగా తనిఖీ చేసిన వికారాబాద్ ఆర్డిఓ ఎం. వాసుచంద్ర.పాఠశాల ప్రాంగణమంతా తిరిగి విద్యార్థినులతో మాట్లాడుతూ పాఠశాలలో మరియు ఆహార నియమాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉ





న్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భోజన సదుపాయాలు భోజనం వడ్డించే తీరును నాణ్యమైన కూరగాయలు అన్నం వండే బియ్యాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని పాడైపోయిన బియ్యాన్ని ఉండరాదని తాజా కూరగాయలను ఎప్పటికప్పుడు కడిగి వండి వడ్డించాలని వంట మాస్టర్లకు సూచనలు ఇచ్చారు.వెంటనే ఆహార మేను ఏర్పాటు చేయాలనీ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి లేదా దగ్గరలో ఉన్న ఎమ్మార్వో దృష్టికి తీసుకుపోవాలని ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులకు సూచించారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు గానీ ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆస్పత్రిని డాక్టర్లు ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సాజిదా బేగం.మండల అభివృద్ధి అధికారి నరసింహులు.మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్.డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రాజెక్టులో వింటేజ్ రెండవ స్థానం.

మొమిన్ పే ట్. డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ వికారాబాద్ జిల్లా కొత్తగాడి గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మోమిన్ పేట్ మండల కేంద్రంలోని వింటేజ్





సెంట్రల్ స్కూల్ విద్యార్థులు గురువారం ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వింటేజ్ విద్యార్థులు . ఎయిర్ పొల్యూషన్ లో ఎం సుప్రియ, జి శ్రీ వర్ష, వైష్ణవి రెండవ స్థానం ప్రతిభ కనబరిచారని వింటేజ్ సిబ్బంది తెలియజేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలెక్టర్ ప్రతిక్ జెన్, చేతుల మీదుగా వింటేజ్ పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకోవడం గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి రేణుకాదేవి, వింటేజ్ డైరెక్టర్ అనిత శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## 1300 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర చేసిన బషీరాబాద్ అయ్యప్ప స్వాములకు ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్

బషీరాబాద్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలం వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు సాయిలు గురుస్వామి



ఆధ్వర్యంలో 1300 కిలోమీటర్ లు శబరిమల పాదయాత్ర పూర్తి చేశారు. అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరిగి శుక్రవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో స్వాములకు ఓపెన్ టాప్ జీపులో అయ్యప్ప విగ్రహంతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ ఘనంగా పూలమాల శాలువాతో వారికి సన్మానించారు.నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయంలోకి 200 కిలోల అయ్యప్ప విగ్రహాన్ని తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంలో స్వాములు మాట్లాడుతూ 1300 కిలోమీటర్లు రెండు మూడు రాష్ట్రాల మీదుగా వెళ్లి రోజుకు 30, 40 కిలోమీటర్ పాదయాత్ర చేసి శబరిమల చేరుకొని స్వామిని దర్శించుకుని తిరిగి స్వగ్రానికి బషీరాబాద్ చేరుకున్నామని సాయిలు గౌడ్ గురుస్వామి, సాబయ్య స్వామి, మనేష్ పంచల్ స్వామి, ఉల్లప్ప స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ స్వామి, విశ్వనాథ్ స్వామి, పవన్ స్వామి శేఖర్ స్వామి బిక్షపతి స్వామి సునీల్ స్వామి చంద్రశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలి

### సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వింటేజ్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేత మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పెట్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి )
చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడారంగంలో ప్రోత్సహించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్



రెడ్డి అన్నారు శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి గెలుపొందిన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుమతి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు చదువుతోపాటు క్రీడలలో విద్యార్థులు పాల్గొనడం వలన శరీర దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు విద్యార్థులు ఆటపాటలను నేర్చుకోవాలని ఆయన గుర్తు చేశారు చిన్న అప్పుడే ఆడే ఆటలలో గెలుపొందిన మండల స్థాయి జిల్లా స్థాయి



పై స్థాయిలో ఆడటానికి అవకాశం కల్పిస్తుందని ఆటల్లో చురుకుగా గెలుపొందిన విద్యార్థిని అంచలంచలుగా పై స్థాయిలో ఆడటానికి అవకాశం కల్పిస్తారని వారు గుర్తు చేశారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుభాష్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి పిడి నారాయణమ్మ రమేష్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడి పై ప్రోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు.

- విద్యార్థులను తాగి లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.
- విద్యార్థులు పాఠశాలకు వెళ్ళమంటే వెళ్లకుండా మొరాయించడంతో వెలుగులోకి వచ్చిన ఘటన.

ధారూర్ డిసెంబర్ 13(ప్రజా జ్యోతి)
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయుడు చేయి వేయడం అందంగా ఉన్నావని చెప్పి డ్రెస్ విపమని ఇబ్బంది పెట్టడం చాక్లెట్లు ఇస్తానని చెప్పి అతని పైన





విద్యార్థుల పట్ల కీచకంగా మారాడు.అభం శుభం తెలియని విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ధారూర్ ఎస్ఐ పి.వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూన్న పెద్ద గొల్ల కిష్టయ్య.తండ్రిపోచయ్య, వయస్సు:58 సంవత్సరాలు, వృత్తి:టీచర్ నివాసం అక్నాపూర్ నవాబుపేట మండలం పాఠశాలకు రోజు మద్యం తాగి వచ్చి పిల్లలతో అసభ్యంగా ప్రవర్తించడం,పిల్లలపై ఎక్కడపడితే అక్కడ కూర్చోబెట్టుకొని ఎక్కడ పడితే అక్కడ గిల్లటం ఇంట్లో వాళ్లకు చెప్తే కొడతానని బెదిరించడం జరిగిందని తెలపడంతో ఫిర్యాదు దారురాలు తన పిల్లలకైనా ఇంకెవరికైనా ఇలా చేస్తున్నాడని అడగడంతో వారితోపాటు అదే గ్రామానికి చెందిన మరో కొంతమంది విద్యార్థినులకు ఇదే విధంగా అసభ్యంగా వ్యవహరించి ఇబ్బంది పెడుతున్నాడని తెలియడంతో అతని మీద ధారూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి బాధిత తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఉపాధ్యాయుడి పై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## గుండె పోటుతో రైతు ప్రాణం పోతున్న సంకెళ్లు తీయరా..?

- హిర్య నాయక్ కి ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాథోడ్ శ్రీనివాస్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

పరిగి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ లగచర్ల రైతులను అన్యాయంగా కేసులు పెట్టి వారిని మానసిక క్షోభకు గురి చేసినందుకు సంగారెడ్డి జైలు లో వున్న హీర్య నాయక్ కు గుండె పోటు వచ్చుందని ఆ పరిస్థితి లలో కూడ అతనికి బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్ళడం చాలా ఘోరం అని అన్నారు. లగచర్ల పులిచర్ల కుంట తండా కు చెందిన హీర్య నాయక్ తమ భూములు ఇవ్వడానికి నిరాకరించినందుకు తండాలపై కక్ష గట్టి వ్యక్తిగత భావజాలాన్ని దెబ్బతీస్తూ హీర్య నాయక్ అనే రైతుకు గుండె పోటు వచ్చిన ఒక ఉగ్రవాదుల బేడీలు వేసుకొని హాస్పిటల్ కి తీసుకువెళ్లడం యావత్ రైతాంగానికి గిరిజన జాతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న వైఖరికి రాష్ట్ర ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని అన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచి ఇప్పుడు అదే గిరిజనుల పట్ల ఈ విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయమని దీన్ని గిరిజన విద్యార్థి సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు అండగా ఉండాలి కానీ భయభ్రాంతులకు గురిచేసి వారి ప్రాణాలతో చెలగాటం మారడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రవర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, లంబాడి రైతు హిర్యా నాయక్ కు ఏమన్నా జరిగితే పూర్తి బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం వహించాలని అన్నారు. అదేవిధంగా వెంటనే లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం



నాయకులు డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ పేరుతో జీవోలను జారీ చేసిన ప్రభుత్వం ఆ జీవులను వెనక్కి తీసుకున్నందున లగచర్ల బాధిత లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లెడు చౌదరి గూడెం లంబాడి హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి ఆకాష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, కుల్కచర్ల మండలం కార్యదర్శి అంకుష్ నాయక్, గిరిజన నాయకులు డాక్టర్ ప్రసాద్ నాయక్, వెంకట్ నాయక్, శివ నాయక్, ప్రవీణ్ నాయక్, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల సమస్యను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్తా వి .జగదీశ్వర్ గౌడ్

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీ సుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటము. వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్.కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్.ఈరోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని హరిజన్ బస్తిలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు అనంతరం బస్తీలో ఉన్న సమస్యలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్,నాయకులు రాజు,కృష్ణ,గోపాల్నాయక్, శ్రీనివాస్,సందయ్య, చౌదరి,యాదయ్య, గణేష్, యాదయ్య, ప్రభు,దర్శన్,కిట్టు,సుధాకర్ ,రామస్వామి,జగన్,వినయ్ కుమార్,ఎస్ రాజు, బిక్షపతి నరేష్,కే.ప్రభు,కే.శ్రీకాంత్, హరి,విక్రమ్,సంజయ్, జాషువా,ధనరాజ్, వినోద్, రాజేష్,ప్రేమ్ కుమార్ యాదవ్,సురేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వాణిజ్య భవనాలపై సోలార్ తప్పనిసరి చేయాలా?

### డైరీ ఫుడ్ గ్రీన్ ఎనర్జీ మరియు గ్రీన్ వెహికల్‌పై నాలుగు ఎక్స్‌పోలు ప్రారంభమయ్యాయి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్‌పోస్‌ను సందర్శించారు

శేరిలింగంపల్లి,డిసెంబరు13 (ప్రజాజ్యోతి)
మీడియా డే మార్కెటింగ్ నగరానికి చెందిన ప్రసిద్ధ ఎక్స్‌పోస్ నిర్వాహకులు డైరీ %డ% ఫుడ్ ఎక్స్‌పోస్ 4వ ఎడిషన్ మరియు ఇండియా గ్రీన్ ఎనర్జీ ఎక్స్‌పో యొక్క 6వ ఎడిషన్ %డ% గ్రీన్ 4వ ఎడిషన్‌ను ప్రారంభించారు.డైరీ, ఫుడ్ ఎక్స్‌పోస్‌ను పరిశ్రమల,సంఘాల నాయకులు గురువారం ప్రారంభించారు. ఇవి 13వ తేదీ వరకు తెరిచి ఉంటాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి



ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్స్‌పోను సందర్శించి, ఇతర రెండు ఎక్స్‌పోలు ు 6వ ఎడిషన్ ఆఫ్ ఇండియా గ్రీన్ ఎనర్జీ ఎక్స్‌పో %డ% గ్రీన్ వెహికల్ ఎక్స్‌పో 4వ ఎడిషన్ ప్రారంభించారు.ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు బి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సోలార్ పవర్ పాలసీ 2015 సంవత్సరం లో ఎంతో సంచలనం సృష్టించి భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. కానీ మనము ఆ స్థానాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేకపోయాము మరియు ఇప్పుడు మనము భారతదేశంలోని మొదటి పది రాష్ట్రాల్లో కూడా లేము. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాలు మనకంటే ముందుకు వెళ్లాయి. 2017 తర్వాత పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి తగ్గారు. ఇప్పుడు సోలార్ పరిశ్రమ మన రాష్ట్రం లో చాల వెనుకబడిఉంది.

## కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి తరలిరండి

– చేవెళ్ల మండల కురుమ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేష్

చేవెళ్ల డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):



హైదరాబాద్ లోని కోకాపేటలో దొడ్డి కొమరయ్య కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమలు భారీగా తరలిరావాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరే వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభిస్తారని అన్నారు. కురుమలంతా ఏక తాటిపైకి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కావున చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న కురుమ బాంధవులు కురుమ నాయకులు ప్రతి ఒక్కరూ భవన ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున తరలిరావాలని కోరారు.

## ఐయామ్‌ఫినోమ్ ఇండియాను విజయవంతంగా నిర్వహించిన ఫినోమ్

### ఏఐ, ఆటోమేషన్ మరియు టాలెంట్ ఎక్స్‌పీరియన్స్‌తో పని యొక్క భవిష్యత్తు పరివర్తన

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో తన మొదటి ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సును ముగించింది. 500 మంది సీనియర్ హెచ్ ఆర్ నిపుణులు, సిఎక్స్‌ఓలు, సిహెచ్ఆర్ఓలు మరియు ఆలోచనాపరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఈ కార్య క్రమం మేధస్సు, ఆటోమేషన్,అనుభవం ద్వారా ప్రతిభావంతులను పొందడం, నిర్వహించడం యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.పని ఆకృతిని మార్చిన అత్యాధునిక ఏఐ, ఆటోమేషన్‌పై ఈ సదస్సులో చర్చ జరిగింది. డిజిటల్ పరివర్తన యుగం లో వేగంగా నియమించుకోవడానికి, మెరుగ్గా అభివృద్ధి చెందడానికి, ఎక్కువ కాలం ఉద్యోగులను నిలబెట్టుకునేందు కు ఫెనామ్ ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ ఆయా సంస్థలను ఎలా శక్తివంతం చేస్తుందో విశ్లేషిం చింది.తెలంగాణ ఐటీ,ఈ %డ% సి,పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఈ సదస్సును ప్రారంభించారు. భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో ఏఐ, ఆటోమేషన్ కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే దశాబ్దంలో తెలంగాణను 1



ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం.ఈ మార్పు ముఖ్యముగా ఏఐ డ్రైవర్లు, సెమీకండక్టర్స్,క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై బలమైన దృష్టిని కలిగి ఉంటాయి.
ఈ వృద్ధికి మద్దతుగా, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వంటి కార్యక్రమాల ద్వారా మేము టాలెంట్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాము. మా వర్క్‌ఫోర్స్ శిక్షణ పొంది భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము.
ఐయామ్‌ఫినోమ్ ఇండియా వంటి సంచలనాత్మక కార్యక్రమాన్ని నిర్వహించడం తెలంగాణకు గర్వకారణం.భారతదేశ ఆర్థిక ఆశయాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన,భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని రూపొందించడంలో ఏఐ ఆధారిత వినూత్నత ప్రధానమైనది.
హైదరాబాద్‌కు చెందిన యునికార్న్ అయిన ఫెనామ్ వంటి సంస్థలు మరింత అనుసంధానించబడిన కార్యాలయా లను నిర్మించడానికి సంస్థలకు సాధికారత కల్పించడంలో ఫినోమ్ వంటి సంస్థలు కీలకమైనవి అని అన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

### ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

### ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్

**ముస్తాబాద్ డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు




ఇవ్వకూడదని,ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం నుండి మండలంలో మైనర్లకు వాహనాలు ఇవ్వడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడపరాదని,రిజిస్ట్రేషన్ అయి నంబర్ ప్లేట్లు వచ్చిన వెంటనే బిగించుకొని రహదారిపై తిప్పుకోవాలని తెలిపారు.మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో రాత్రిపూట అల్లరి ముఖలు చేస్తున్న చేష్టలకు ప్రభుత్వ పాఠశాల వస్తువులు మరియు కిటికీ అద్దాలు పగలగొట్టడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున ఆయా గ్రామాలలోని స్వచ్ఛంద సంస్థలు లేదా దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఎలాంటి అసాంఘిక సంఘటనలు ఏర్పడిన దర్యాప్తుకు మూడో కన్నుల ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## మెట్ పల్లిలో జర్నలిస్టులు ధర్నా..

**మెట్ పల్లి, డిసెంబర్ 13,ప్రజా జ్యోతి :**
పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జర్నలిస్టుల పై దాడిని ఖండిస్తూ ధర్నా రాస్తారోకో




నిర్వహించారు. టీవీ 9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేకరుల పై దాడిని ఖండించాలి అంటూ నినాదాలు చేశారు.. జర్నలిస్టుల ఐక్యత అంటూ నినాదాలు చేస్తూనే, ఏమిరా మోహన వద్దురా నటన అంటూ జర్నలిస్టులు గట్టిగా స్లొగన్స్ చేశారు. కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, విలేకరులు పైన దాడిని టిఆర్ఎస్ కండిస్తోంది, తక్షణమే వారి మీద చర్యలు తీసుకోవాలని చెప్పి వాళ్ళు డిమాండ్ చేశారు, జర్నలిస్టుపై దాడి చేయడం అనేది చాలా బాధాకరమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం విలేకరులకు అండగా ఉంటదని చెప్పి మాజీ ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి నాయకులు కూడా ఖండిస్తున్నారు, విలేకరుల పైన దాడి చేసిన నటుడు మోహన్ బాబు మీద చర్యలు తీసుకోవాలని చెప్పి బిజెపి ప్రక్షాళన వారు కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల మండలాల జర్నలిస్టులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఇప్పనపల్లి హరికిషన్ ఉన్నత పాఠశాలకు ఆర్ ఓ ప్లాంట్ బహూకరణ

**చొప్పదండి, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి):**
స్థానిక ఇప్పనపల్లి హరికిషన్ ఉన్నత పాఠశాలకు సిరిపురం రాజేందర్,రమ దంపతుల కుమారుడు రామ్మూర్తి రూ. 60,000 విలువగల ఆర్ ఓ ప్లాంట్ బహూకరించారు. మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య కుటుంబ సభ్యులైన వీరు అమెరికాలో ఉంటున్నారు. గతంలో పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థులకు ఉన్న తాగునీటి సమస్యను గుర్తించారు. దీంతో సాంబయ్య ప్రోత్బలంతో విద్యార్థులకు సురక్షితమైన నీరు అందించాలన్న ఆకాంక్షతో పాఠశాలకు ఆర్ ఓ ప్లాంట్ బహూకరించారు. పాఠశాలలో తాగునీటి కొరత తీర్చినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి ) :** పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటే టి సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్,తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు ఉచిత పల్లె దంత సేవా కార్యక్రమంలో భాగంగా దంత వైద్యంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరానికి సుల్తానాబాద్ మండల పరిసర ప్రాంత ప్రజలు తమ దంత సమస్యల చికిత్సతో పాటు దంతాల రక్షణ కొరకు అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,టీడిఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదిప్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**సిరిసిల్ల టౌన్: డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ నగర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పూర్వ



విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2007-2008 బ్యాచ్ విద్యార్థులు 16 ఏళ్లు పూర్తి కావడంతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 20 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశం, అశోక్, వసంత, అహ్మద్ హుస్సేన్, గోట్టే అంజయ్య, విశ్వజ్ఞచారి, గుర్రం అంజయ్య, మాధవి, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల డిసెంబర్ 13 ప్రజాజ్యోతి**
గత ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న 59 కులాల న్యాయబద్ధమైన పోరాటం ఎస్సీల ఎబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం




కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం కోరుట్లలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన అనంతరం భారీ ర్యాలీ గా రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వరకు పట్టణం మరియు మండల గ్రామల మాదిగలు వాటి ఉప కులాల ప్రజలతో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లీ మెమోరండం సమర్పించారు. అనంతరం పలువురు వక్తలు



ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ రుద్రారపు రాంచందర్,జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, బిఆర్ఎస్ పార్టీ తాజమాజీ సర్పంచ్ అంతడుపు అంజయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు బలవంతుల సురేష్, ఎర్ర శంకర్, మోర్తాడ్ రాజశేఖర్, శనిగారపు రాజేష్, చిట్యాల లక్ష్మణ్, వినోద్ మహిళలు వివిధ గ్రామల మాదిగ మరియు ఉప కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో సుల్తానాబాద్ కు బైపాస్ తీసుకొస్తా

### ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాం: ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ డిసెంబర్ 13(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 52 మంది లబ్ధిదారులకు





ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గత కెసిఆర్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని అన్నారు. ఒకవైపు వారు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దూసుకు వెళ్తోందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గారు అన్నారు. ఇందులో ఎలాంటి సంశయం అక్కరలేదని విజ్ఞప్తి చేశారు. కావాలని ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని వివరించారు. ఎన్నడూ లేని విధంగా సుల్తానాబాద్ అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. రానున్న రెండు సంవత్సరాల్లో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ.12.50 కోట్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని నెలకొల్పనున్నట్టు తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున అక్కడ 25 ఎకరాల్లో రూ. 130 కోట్లతో ఇట్టి విద్యాలయం ను నిర్మించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, వేగోళం అబ్బాయి గౌడ్ ప్రేమ్చందర్రావు తో పాటు కాంగ్రెస్ నాయకులు అధికారులు పలువురు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధికరించాలి...

### టిఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...

**సిరిసిల్ల: డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర వ్యాప్తంగా 23 ఏండ్లుగా సమగ్ర శిక్షవిధులు నిర్వహిస్తున్న వివిధ రకాల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం





చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ, శ్రమ దోపిడికి గురి అవుతున్న వీరికి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ వర్తింప జేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రతా కల్పించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ సిరిసిల్ల జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ప్రతి సమగ్ర శిక్ష ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య భీమా మ సౌకర్యం కల్పించాలన్నారు. రిటర్మెంట్ అయిన వారికి రిటర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోతుగంటి రమేష్ , టిఆర్టిఎఫ్ రాజన్న జిల్లా బాధ్యులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇప్పపూల దేవేందర్ , ప్రధాన కార్యదర్శి రాజేందర్, నరేందర్, నరేష్, రాచర్ల సత్య, ముత్తయ్య,జ్యోతి, సమ్మె శిబిరంలో ఉన్న ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆర్పీలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

### ఉద్యోగ భద్రత, జీతాల పెంపుకై అర్పిలు నిరసన

### అసెంబ్లీ ముట్టడిని తలపెట్టిన అర్పిలు

### ముందస్తు అరెస్ట్ తో మధ్యాహ్నం వరకు స్టేషన్ లో ఉన్న ఆర్పీలు

**జమ్మికుంట,డిసెంబరు13, ప్రజాజ్యోతి:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘం ఆర్పి లను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం ఉదయం 6 గంటలకు పోలీస్ స్టేషన్ కు తరలించారు...తెలంగాణ రాష్ట్ర ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు..విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళా సంఘాల ఆర్పీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్



తరలించారు..అనంతరం సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు.. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీలు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీచాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు అభేదాభాను,టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత,కే విజయలక్ష్మి, కే లత, ఎండి అర్షియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవిలతో 30 మంది మహిళా ఆర్పీలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**కొడిమ్యాల,డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి):**
ఎస్సి వర్గీకరణ సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను(జగన్)పిలుపునిచ్చాడు.మండల కేంద్రంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగ విద్యార్థుల అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణను తెలంగాణలో అమలు చేయకుండా ఉద్యోగాల భర్తీకి పూనుకున్న రేవంత్ రెడ్డి సర్కారుపై మాదిగ విద్యార్థులు మరో సమరానికి సిద్ధం కావాలని అన్నారు.వ్యతిరేక మనువాదులు వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్నారని ప్రతి కళాశాల నుండి మాదిగ,ఉపకులాల విద్యార్థులు మంద కృష్ణమాదిగ వర్గీకరణ సాధనకై చేస్తున్న పోరాటంలో భాగ్యస్వాములు కావాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకుడు కొత్తూరి స్వామి,సభ్యులు కొల్లపురం రమేష్,బెక్కం శ్రీనివాస్,దుబ్బాక వరుణ్ రాజ్,జిల్లెల వంశి,మ్యాక రఘుపతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేయాలి

### సింగరేణి ఆర్ జీవన్ జిఎం లలిత్ కుమార్

**గోదావరిఖని , డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)**
అంకితభావంతో పని చేసి సంస్థకు పేరు ప్రాఖ్యతలు తీసుకరావాలని సింగరేణి ఆర్ జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆకాంక్షించారు.శుక్రవారం ఆర్జీ1 జియం కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి లలిత్ కుమార్ హాజరై ఆర్జీ1 జియం ఇజ్జగిరి రమేష్ కు శూటబుల్ జాబ్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జిడికే 11 ఇంక్లైన్ లో యస్.డి.యల్ యంత్రం పై పని చేస్తూ గని ఫ్యాటల్ యాక్సిడెంట్ లో మృతి చెందిన ఇజ్జగిరి ప్రతాఫ్ కుమారుడు ఇజ్జగిరి రమేష్ కు శూటబుల్ జాబ్ కు సంబంధించిన ఉద్యోగ నియామక పత్రం ఇచ్చామని,బి.టెక్ మెకానికల్ చదివిన ఇజ్జగిరి రమేష్ కు అసిస్టెంట్ పోర్ మెన్ మెకానికల్ ట్రైనీ గా ఉద్యోగ నియామక పత్రం ఇచ్చినట్లు జి ఏం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,సినియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్,హన్మంతరావు,సీనియర్ సెక్యురిటి అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

## సిఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

**కోరుట్ల డిసెంబర్ 13 ప్రజాజ్యోతి**
కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను, కార్లను ఆపి తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు



జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు.
తనిఖీల్లో కోరుట్ల ఎస్సైలు శ్రీకాంత్, రామచంద్రం, పోలీస్ సిబ్బంది శ్రీను, కేశవ్ ,నయీం,లు ఉన్నారు.

## జువ్వాడి కృష్ణారావుకు మల్లన్న జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన డబ్బా గ్రామస్తులు

**కోరుట్ల డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**
కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ఆదివారం నుండి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి



(మల్లన్న )జాతర మహోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకు డబ్బా గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రిక అందజేశారు మాజీ ఉప సర్పంచ్ బూస రాజేశ్వర్ ఇతర గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈరోజు కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు గతంలో ఆలయ అభివృద్ధికి సిసి రోడ్డుకు నిధులు మంజూరు చె యించారని అందుకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామని అలాగే ఆలయం చుట్టూ ప్రహరీ గోడ తదితర అభివృద్ధి పనుల కోసం నిధులుమంజూరు చెయించాలని జువ్వాడి కృష్ణారావును గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా డబ్బా మల్లికార్జున స్వామి ఆలయానికి తప్పకుండా నిధులు మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భూసరాజేశ్వర్ దేశెట్టి జీవన్ జానా శంకర్ తదితరులు ఉన్నారు

## ఓసిపి ఫైవ్ లో పర్యటించిన కార్పోరేట్ జిఎం

**గోదావరిఖని , డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**
సింగరేణి ఓపన్ కాస్ట్,కార్పోరేట్ జియం డివియస్ యస్.యన్ రాజు ఆర్ జి వన్ జిడికే ఓపన్ కాస్ట్-5 లో శుక్రవారం పర్యటించారు.అక్కడ పని స్థలాలను పరిశీలించారు. (హెచ్ ఈ ఎం ఎం) హెవి ఎర్త్ మూవింగ్ మిషినరీ లను,వాటి పనితీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం తగిన సలహాలు,సూచనలు అందజేశారు.ఓపన్ కాస్ట్-5 లో నూతనంగా నిర్మిస్తున్న



3వ ఫీడర్ ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డివి రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్,మేనేజర్ అనిల్ గబాలె,సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌలి,డివైఎసిఈ మహేష్ పాల్గొన్నారు.

# సభ్యత్వం లేని ఉద్యోగి ఖబడ్దార్ ..

- సెక్రటేరియట్ ఉద్యోగి లచ్చిరెడ్డిపై తెలంగాణ ఉద్యోగుల జెఏసి మండిపాటు
- తమ సంఘాలను నిర్వీర్యం చేస్తే ఉపేక్షించమని హెచ్చరికలు
- స్వయం ప్రకటిత సంఘంతో ఒరిగేదేమి లేదని ప్రకటన
- ఉద్యోగ సంఘాలను విచ్ఛిన్నం చేస్తే ఊరుకోం %-% జెఏసి చైర్మన్ రామారావు
- అబద్దాలతో లొంగదీసుకోవడం సమంజసం కాదు - కన్వీనర్ సంఘం పుల్లయ్య
- ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో ఉన్నాం %-% ట్రేసా కార్యదర్శి దొడ్డ పుల్లయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి/ డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :** కొత్త బిచ్చగాడికి పొద్దెరగదు అన్నట్టు గతంలో ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను నిర్వీర్యం చేసి అసలు ఏ గుర్తింపు సంఘంలో కూడా సభ్యత్వమే లేని ఉద్యోగి లచ్చిరెడ్డి ప్రస్తుత జెఏసిని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తే ఖబడ్దార్.. ఊరుకోమని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల భద్రాద్రి కొత్తగూడెం జెఏసి (జాయింట్ యాక్షన్ కమిటీ ) నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక సూర్య ప్యాలెస్ లో టిజిఇజెఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో పూర్తిగా నిర్వీర్యం అయిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల హక్కులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గత నెల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి జెఏసి సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్ర ఉద్యోగులు ఎదుర్కొంటున్న 54 డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ తరుణంలో గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల సంఘాలను ప్రభుత్వ పెద్దలు నిర్వీర్యం చేస్తుంటే వాటిని ఎదుర్కొనే శక్తి లేక భయపడి వి ఆర్ ఎస్ పెట్టుకున్న సెక్రటేరియట్ ఉద్యోగి లచ్చిరెడ్డి నేడు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న పెద్ద వాళ్లందరు నా సహోదరులే అంటూ ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అసలు ఇతనికి ఏ గుర్తింపు సంఘంలో కూడా సభ్యత్వమే లేదని తెలిపారు. తన స్వార్థ రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని ఉద్యోగులను గందరగోళం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేది టిజిఇజెఏసి నాయకులే కాని ఇటువంటి స్వయం ప్రకటిత నాయకత్వం ఎప్పటికీ ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో ఉండరని తెలిపారు. ఇప్పటికైనా లచ్చిరెడ్డి ఇలాంటి బూటకపు చర్యలను మానుకోవాలని లేదంటే జెఏసి తరుపున తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ట్రేసా కార్యదర్శి దొడ్డ పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందే ముల్కి నినాదంతో అని, చోళుల కాలం నుంచి ఉన్న గ్రామ స్థాయి రెవిన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఈ వ్యవస్థ రద్దు అవడంతో గ్రామ స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థ లేకుండా పోయిందని , అందువల్లే వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పై దాడి జరిగిందన్నారు. విఆర్ఓ వ్యవస్థను తిరిగి పున: ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టబోయే నూతన రెవిన్యూ సంస్కరణలను స్వాగతిస్తున్నామని తెలిపారు. దీనితో పాటు రెవిన్యూ శాఖలో తగిన ఉద్యోగులకు పదోన్నతి కల్పించి, ఖాళీగా ఉన్న స్థానాలను గుర్తించి ఉద్యోగులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించిన 54 డిమాండ్లతో కూడిన సమస్యలపై తక్షణమే చొరవ చూపాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టిజిఓ జిల్లా కార్యదర్శి మహేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ట్రేసా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పిఆర్టియు జిల్లా బాధ్యులు జహంగీర్ షరీఫ్, ఎస్టియు బాధ్యులు మంగీలాల్, జిటిఎ బాధ్యులు లాల్ సింగ్, ఎంపిఓ ల సంఘం బాధ్యులు శ్రీనివాస్, మునిసిపల్ సంఘ బాధ్యులు అశోక్ చౌహాన్, సిపిఎస్ యూనియన్ సంఘ బాధ్యులు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం బాధ్యులు వంశీకృష్ణ, జూనియర్ అధ్యాపకుల సంఘం బాధ్యులు బండి వెంకటేశ్వర్లు, పంచాయత్ రాజ్ యూనియన్ బాధ్యులు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. నాలుగవతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాషా, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వనమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నాటి శ్రీకారమే...

## నేటి కలల సహకారమయింది

## మంత్రి తుమ్మల ఆలోచనతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ ముఖచిత్రమే మారిపోయింది

అత్యధిక గిరిజన ప్రాంతం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతు కుటుంబాలు అత్యధికంగా జీవిస్తున్నాయి. అటువంటి ఈ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తే వ్యవసాయంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ముందు చూపుతో నేటి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాడు వ్యవసాయ కళాశాలకు శ్రీకారం చుట్టడమే నేటి కళల సహకారానికి సాధ్యమైంది. తుమ్మల ఆలోచనతో అప్పటి వరకు ఉన్న వ్యవసాయ ముఖచిత్రమే పూర్తిగా మారిపోయింది సందేహం లేదు. వ్యవసాయ ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది అంటే కేవలం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలే కారణమని ఈ ప్రాంత ప్రజలను ఎవరిని అడిగినా తెలుస్తుంది. శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నేడు అదే కళాశాలకు 60 ఏళ్ళ వసంతాలకు రావడం యాదృచ్ఛికమే అయినా ఈ ప్రాంత రైతులకు ప్రజలకు ఓ తీపి జ్ఞాపకంలా గుర్తుండిపోతుంది. హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ తర్వాత అశ్వారావుపేట లోనే ఈ కళాశాల ప్రారంభోత్సవం జరుపుకుంది అంటే కేవలం తుమ్మల కృషి పట్టుదలే కారణం.

- వ్యవసాయ కళాశాల తుమ్మల మానస పుత్రిక
- అన్ని రంగాల్లో ఇక్కడ చదివిన విద్యార్థులు
- వ్యవసాయ ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది
- ఆధునిక వ్యవసాయంలో మంత్రి తుమ్మల చెరగని ముద్ర
- ఇక్కడి రైతుల అభివృద్ధిపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సంతకం




**అశ్వారావుపేట, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:**

### వ్యవసాయ కళాశాల తుమ్మల మానస పుత్రిక

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తొలి వ్యవసాయ కళాశాలను మంజూరు చేశారు. 1989వ సంవత్సరంలో శంకుస్థాపన చేసి తొలి సంవత్సరం 35 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 475 మంది విద్యార్థులతో నిర్వహించబడుతుందంటే కొలువుతీరి ఉన్నారు. నల్గొండ ఖమ్మం వరంగల్ వంటి జిల్లాలలోని వ్యవసాయ అధికారులలో ఇక్కడ చదివిన విద్యార్థులు 85% ఉన్నారంటే ఈ కళాశాల గొప్పతనం ఏంటో అర్థం చేసుకోవచ్చు. 254









నుంచి వినూత్నమైన ఆలోచనలతో అక్కడి ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఆలోచిస్తారటంలో ఆయన చేపట్టిన అనేక సంస్కరణలే నిదర్శనం. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రిగా విధులు చేపట్టిన తుమ్మలను మీకు ఏమి కావాలి బ్రదర్ అని అడగగానే నా ప్రాంతానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేయమని అందుకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పడంతో తుమ్మల నాగేశ్వరరావు నిబద్ధత ఆలోచనలు నచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తక్షణమే మంత్రి తుమ్మల ప్రణాళిక ఏంటో అర్థమవుతుంది.

### అన్ని రంగాల్లోనూ ఈ కళాశాల విద్యార్థులు

విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కడ మంచి వాతావరణం ఉంటుంది అని గమనించిన మంత్రి తుమ్మల పట్టుబట్టి ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు నాంది పలకడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారిపోయింది. గత 35 సంవత్సరాలుగా ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలకు వెళ్లారు ఐఏఎస్ ఐపీఎస్ ల నుండి రాజకీయ ఆర్థిక రంగాలలోనూ ఎకరాలలో వ్యవసాయ కళాశాల విస్తరించి ఉండటంతో విద్యార్థులకు వ్యవసాయ ఉద్యానవన పంటలపై అవసరమైన అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన చేయించడం కూడా కలిసి వస్తుంది.

## రోడ్డు ప్రమాదంలో వైద్యుడు మృతి



**టేకులపల్లి/ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారం గ్రామానికి చెందిన కంగాల లక్ష్మణ్ (38) గురువారం రాత్రి ఇల్లందు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. మార్గం మధ్యలో మండల పరిధిలోని తొమ్మిదో మైలు తండా సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి దిమ్మకు ఢీకొట్టి పక్కనే ఉన్న పొదల్లో పడిపోయాడు. రాత్రి కావడంతో స్థానికులు ఎవరు గమనించలేదు. తలకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా రవికుమార్

**ఇల్లందు/ డిసెంబర్ 13( ప్రజాజ్యోతి) :** తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్ ను ఎంపిక చేశారు. శుక్రవారం కొత్తగూడెంలోని మధువన్ ఫంక్షన్ హాల్ లో రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) జనరల్ సెక్రటరీ వి. బిక్షం, విఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి శంకర్ శ్రీనులు హాజరై జిల్లా టిజిటిఏ జిల్లా కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా గుండాల తహసీల్దార్ ఇమ్మానియెల్, బూర్గంపహాడ్ తహసీల్దార్ ముజాహిద్, ఉపాధ్యక్షులుగా భద్రాచలం డిఏఓ బి. గన్య నాయక్, కొత్తగూడెం డిఏఓ కె. రాజారావు, టేకులపల్లి తహసీల్దార్ నాగ భవాని, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దమ్మపేట తహసీల్దార్ నరేష్, కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ గా చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యా రాణి, కోశాధికారిగా మణుగూరు తహసీల్దార్ వి. రాఘవ రెడ్డి, అడ్వైజరీ బోర్డు చుంచుపల్లి తహసీల్దార్ పి. కృష్ణ, చర్ల తహసీల్దార్ యం. శ్రీనివాస్, ఈసి మెంబర్లుగా ఆళ్లపల్లి తహసీల్దార్ శకుంతల, జూలూరుపాడు తహసీల్దార్ స్వాతి బిందు, స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా భద్రాచలం తహసీల్దార్ టి. శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) జనరల్ సెక్రటరీ వి. బిక్షం, విఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి శంకర్ శ్రీనులు మాట్లాడుతూ టిజిటిఏ, టిజిఆర్ఎస్ఎ ఆవిర్భావ ఆవశ్యకత, గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. నూతన రెవెన్యూ చట్టం గురించి, అన్ని క్యాడర్లలో ఉన్న ఉద్యోగుల సర్వీసు, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఎలక్షన్ బదిలీ విషయంలో సుదీర్ఘంగా చర్చించి తెలంగాణ రెవెన్యూ జేఏసీ చైర్మన్, లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా రవికుమార్ ఎన్నిక కావడం పట్ల ఇల్లందు పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేద విద్యార్థికి లాప్ టాప్ అందజేత

**ఇల్లందు/ డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :** ఖమ్మం ఎస్బిఐటిలో బీటెక్ చదువుతున్న కందాల రీతిక్ కు శుక్రవారం చేతన ఫౌండేషన్ ద్వారా లాప్ టాప్ ను మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ వ్యవస్థాపకులు దిండిగల రాజేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ నిరుపేద కుటుంబానికి చెందిన కందాల రితిక్ ఖమ్మం ఎస్బిఐటిలో బీటెక్ సిఎస్ఈ తృతీయ సంవత్సరం విద్యను అభ్యసించేందుకు లాప్ టాప్ అందుబాటులో లేని కారణంగా చదువును కొనసాగించలేని పరిస్థితిలో తమ కుమారుడు ఉన్నాడనే విషయాన్ని అతని తల్లిదండ్రులు తెలపడం జరిగిందన్నారు. అట్టి విషయాన్ని దేశంలోని ఎందరో నిరుపేద విద్యార్థులకు సహాయం అందజేస్తున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగళ్ళ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా, వారు అందించిన లాప్ టాప్ ను విద్యార్థికి అతని తల్లిదండ్రుల సమక్షంలో అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలలో ప్రతిభావంతులు, అంగవైకల్యంతో బాధపడుతున్న విభిన్న ప్రతిభావంతులకు కావలసిన కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్, ఎలాంటి కుటుంబ పోషణ లేని నిరుపేద కుటుంబ మహిళలకు వారి జీవనోపాధికి కుట్టు మిషన్లు అందజేయడం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో సైతం లక్షలాదిమంది కుటుంబాలకు నిత్యవసర సరుకులను చేతన ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, యండి. జాఫర్ హుస్సేన్, అజ్మీరా బావు సింగ్ నాయక్, డేరంగుల పోశం, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సయ్యద్ బాబా, మునిగంటి శివ, పాలడుగు రాజశేఖర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



## ధనిశెట్టి దివ్య అంతిమయాత్ర

### ధనిశెట్టి దివ్యకు నివాళులర్పించిన పట్టణ ప్రముఖులు, నాయకులు, బంధువులు స్నేహితులు..

**మధిర ప్రజా జ్యోతి**

మన తోటి జర్నలిస్టు మిత్రులు పెద్దన్న ధని శెట్టి శీనన్న కుమార్తె అకాల మరణం ఎంతో బాధాకరం చేతికి వచ్చిన చిన్న కూతురు మృతి చెందటం పట్ల శీనన్న ఎంతగానో బాధపడుతున్నాడు.అందుబాటులో ఉన్న జర్నలిస్టు మిత్రులు శీనన్న ఓదార్చడం జరిగింది. నిజంగా ఇలాంటి సంఘటన దురదృష్టకరం వారి కుటుంబానికి ఈ సంఘటన తీరని లోటు. దివ్య అంతిమయాత్ర సిద్ధారెడ్డి బజార్ వారి ఇంటి వద్ద నుండి ట్రాలీ ఆటోపై స్మశాన వాటికకు తీసుకువెళ్లడం జరిగింది. అంతిమయాత్ర కార్యక్రమంలో మధిర పట్టణ ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, వారి బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరు పాల్గొని దివ్య మృతికి సంతాపం తెలిపారు.



## కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



నాడు కెసిఆర్ ప్రభుత్వం ఖమ్మంలో మిర్చి రైతుకు బేడీలు వేస్తే నేడు రేవంత్ ప్రభుత్వం లగచర్ల కేసులో రైతులకు బేడీలు వేసింది. టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు రైతు వ్యతిరేక పార్టీలేనని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. నిన్న లగచర్ల కేసు నేపథ్యంలో వైద్య చికిత్స కోసం తీసుకు వెళుతున్న రైతు వీర్య నాయకె కు బీడీలు వేసి తీసుకు వెళ్లడాన్ని అత్యంత క్రూరమైనటువంటి చర్యగా శ్రీధర్ రెడ్డి అభి వర్ణించారు దేశానికి అన్నం పెట్టే ఎటువంటి అన్నదాతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం హేయమైన చర్య అని శ్రీధర్ రెడ్డి అన్నారు. అనేక వాగ్దానాలు రైతులకి ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించిన గొంతులను అక్రమ అరెస్టుల ద్వారా అణిచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేసీఆర్ బాటలోనే రేవంత్ ప్రభుత్వం కూడా పయనిస్తున్నదని శ్రీధర్ రెడ్డి విమర్శించారు.బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రైతులకు బేడీలు వేయడం సిగ్గుచేటని వెంటనే ఈ ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలని గల సత్యనారాయణ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు సోమ గాని ఎల్లారావు గౌడ్ వల్లభనేని పుల్లయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ బిజెపి జిల్లా కార్యదర్శి నకిరేకంటి వీరభద్రం మందా సరస్వతి మందడపు ప్రభాకర్ రెడ్డి ధనేకుల వెంకటనారాయణ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ బోళ్ల బిక్షపతి, యార్లగడ్డ రాఘవ, ఆచంటి కోటేశ్వరరావు పిల్లలమర్రి వెంకట్ చింతమల్ల వీరస్వామి తాజ్నోతు భద్రం కందుల శ్రీకృష్ణ వల్లాల రమేష్ నల మాస శ్రీనివాసరావు కొండ గోపి అనగాని రామారావు కోరిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం

**భద్రాచలం టౌన్ / డిసెంబర్ 13( ప్రజా జ్యోతి ) :** పినపాక మండలం జానంపేట గ్రామంకు చెందిన దాట్ల ఉషారాణి క్యాన్సర్ తో బాధపడుతు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుండగా... వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించారు. ఉషారాణి వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును సహాయం కోసం సంప్రదించగా ఈ విషయాన్ని అయన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకొనివెళ్ళారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ బాధిత మహిళ కుమార్తె నీలిమకు రూ. పదివేల చెక్కును భద్రాచలం క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, భద్రాద్రి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి వేగేశ్న రామకృష్ణంరాజు చేతులమీదుగా అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

